తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

17 సెప్టెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 97

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనం

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్,

తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల -మిగతా 2 లో



రాజీవ్ విగ్రహాన్ని తాలగించే దమ్ముందా

## మీ ఫామ్‌హౌజుల్లో జిల్లేళ్లు మొలిపిస్తా

- రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా...దేశం అబ్బురపడేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తాం....
- పదేళ్లపాటు తెలంగాణతల్లి విగ్రహం ఎందుకు పెట్టలే
- సచివాలయం ముందు కెసిఆర్ విగ్రహం పెట్టాలని చూశారు
- రాజీవ్ లేకుంటే దేశంలో ఐటి ఎక్కడుండేది
- పదేళ్లపాటు కుటుంబ పాలన చేసి..గాంధీలపై విమర్శలా
- రాజీవ్ విగ్రహావిష్కరణ సభలో కేసీఆర్ కుటుంబపై సీఎం రేవంత్ ఫైర్

హైదరాబాద్,

తెలంగాణ సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సుదీర్ఘంగా విమర్శలు -మిగతా 2 లో



## నేడు, రేపు మద్యం దుకాణాల బంద్

17, 18 తేదీల్లో వైన్స్ బంద్ చెయ్యాలని సీపీ ఆనంద్ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, మందుబాబులకు చేదువార్త. సెప్టెంబర్ 17, 18 తేదీల్లో వైన్స్ బంద్ చెయ్యాలని సీపీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేసారు. గణెశ్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటల -మిగతా 2 లో



## కాశ్మీర్‌లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

రైతులు, యువత సంక్షేమమే లక్ష్యంగా హామీలు

శ్రీనగర్

జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రమిస్తోంది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కలిసి ఎన్నికల బరిలో -మిగతా 2 లో

## అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు



- విధివిధానాలు ఖరారు చేస్తున్న కేబినేట్ కమిటీ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్,

రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. అక్టోబర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. సోమవారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ -మిగతా 2 లో




## 40వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

- 2035 నాటికి చేరుకోవాలన్న పట్టుదల
- గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి

గాంధీనగర్,

తెలంగాణ రాష్ట్రం 2035 నాటికి 40,000 మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ పవర్‌తో నిరంతర విద్యుత్ లక్ష్యంగా -మిగతా 2 లో



## మజ్లిస్‌కు భయపడే విమోచనపై వెనకడుగు

-కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

కరీంనగర్,

మజ్లిస్‌కు భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచనను జరపడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. కెసిఆర్ తరహాలోనే రేంవత్ ప్రభుత్వం సాగుతోందన్నారు. తెలంగాణ ఉద్యమం అంటే మజ్లిస్‌కు వ్యతిరేకమా అని అన్నారు. అసలు రజాకార్ల పార్టీయే మజ్లిస్ అని అన్నారు. కరీంనగర్ -మిగతా 2 లో




## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

జీహెచ్‌ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు ఏర్పాటు

ఖైరతాబాద్ వినాయకుడి వద్ద మంత్రి పొన్నం పూజలు

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి

మహాగణపతి దర్శనాల నిలిపివేతతో భక్తుల నిరాశ



హైదరాబాద్

గణెశ్ నవరాత్రులు విజయవంతమయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ..ప్రభుత్వం తరఫున నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని.. మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఇచ్చినట్లు -మిగతా 2 లో



## తెలంగాణ తల్లి విగ్రహాలకు నేడు పాలాభిషేకం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు

హైదరాబాద్,

సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. తెలంగాణలోని అన్ని -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# మి ఫామ్‌హౌజుల్లో జిల్లేళ్లు మొలిపిస్తా

(మొదటి తరువాయి)

చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని.. రాష్ట్రాన్ని కాపాడేది కూడా తామే అని రేవంత్ చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే.. దాన్ని తీసేస్తామని బీఆర్ఎస్ నేతలు అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా ఫామ్‌హౌజ్‌లు, ప్రగతిభవన్‌లు, కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టుకున్నారని మండిపడ్డారు. అలాంటి వారు ఇవాళ తెలంగాణ తల్లి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఆ గాడిదలకు బుద్ధి లేదు.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టి చూడండి బిడ్డా.. ఎవడు వస్తాడో రండి.. నేను చూస్తా. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో మేం ప్రతిష్ఠ చేస్తాం. డిసెంబర్9న తెలంగాణ ప్రకటన వచ్చిన రోజుకు గుర్తుగా సచివాలయంలో ప్రతిష్టామని అన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులకి విలువ ఇవ్వని సన్నాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మిడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్రంగా, ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ట్విటర్ పిట్ట అయిన కేటీఆర్ కు కంప్యూటర్ తెచ్చిందే రాజీవ్ గాంధీ కదా. లేకపోతే గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయ్యాడు అంటే అది రాజీవ్‌గాంధీ చలవే. పదవులు, ప్రాణత్యాగం అంటే గాంధీ కుటుంబం మాత్రమే గుర్తుకు వస్తుంది. కేటీఆర్ అయ్య ముఖ్యమంత్రి.. కేసీఆర్ కొడుకు మంత్రి.. అల్లుడు హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రి, ఒకరు రాజ్యసభ, మరొకరు ఎమ్మెల్సీ. ఇలా కటుఉంబ పాలన చేసిన వారు గాంధీ కుటుంబ పాలన గురించా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టిండు. అలాంటిది తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళు సరిపోలేదా? మీ ఫామ్ హౌస్‌లలో జిల్లేడు మొలిపిస్తా.. అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోపల పెట్టిస్తున్నం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అలాగే చాకలి ఐలమ్మ పేరుతో మహిళా యూనివర్సిటీ, సురవరం ప్రతాపరెడ్డి పేరుతో తెలుగు వర్సిటీకి పేరు పెట్టుకోబోతున్నామని అన్నారు. ఐదేళ్లు మహిళకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వని సన్నాసులకు మహిళా అభివృద్ధి గురించి ఏం తెలుస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. రాజీవ్ గాంధీ తెచ్చిన కంప్యూటర్ పరిజ్ఞానంతోనే అమెరికా వెళ్లి జాబ్ చేశావు.. ఐటీ మంత్రి అయ్యావ్, లేకపోతే కేటీఆర్ మంత్రి దరిద్రం ఉండేది కాదు అని విమర్శించారు. లేకపోతే గుంటూరులో చాయ్, టిఫిన్స్ అమ్ముకుంటూ ఉండేవాడివి.. సిద్దిపేటలో ఛాయ్ అమ్ముకుంటూ ఉండేటోడివి అంటూ ఎద్దేవా చేశారు. ఎంత బలుపు మాటలు.. అధికారం పోయిన మదం తగ్గలేదని కేటీఆర్ పై ధ్వజమెత్తారు. త్యాగాలు అంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ కుటుంబాలవేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గాడిదలకు ఏం తెలుసు గంధపు చెక్కల వాసన అ దుయ్యబట్టారు. మీ ఫామ్ హౌజ్‌లలో జిలలెళ్లు మొలిపిస్తానని చురకలు అంటించారు. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ కార్యకర్తలకు చెబుతున్నా.. వెయ్యి ఎకరాల్లో తండ్రి ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడు.. కొడుకు వంద ఎకరాల్లో జన్వాడలో ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడని అన్నారు. సొంత విగ్రహం పెట్టుకునేందుకు సెక్రటేరియట్ ముందు స్థలాన్ని పెట్టుకున్నాడు అని తెలిపారు. 'ఎవడొస్తాడో రండిరా.. టైమ్ చెప్పండి.. ఎవడు వస్తాడో చూస్తా.. తెలంగాణ ఇచ్చింది మేము.. తెలంగాణ తెచ్చింది మేము? సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టేది మేము..' అని అన్నారు. బీఆర్ఎస్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే కేసీఆర్ కుటుంబం ఒక్కరు కూడా హాజరు కాలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌కు రెగ్యులర్‌గా షాక్ ట్రీట్మెంట్ జరుగుతుంది.. అర్థం కావడానికి కొంత సమయం పడుతుందని విమర్శించారు. కాలకేయ ముఠా గ్రామాల మీద పడుతుంది.. కొంతమంది మిడతల దండును మన ప్రజల మీదకు ఉసి గొల్పుతున్నరు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఆ మిడతల దండును తరిమికొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ. 72,73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇచ్చారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారు త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది. రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు, స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి, స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ. ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. నెహ్రూ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ బాధ్యతా తీసుకోలేదు. కొందరు మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదువులు పొందుతున్నారు. బ్యాంకులను ప్రభుత్వపరం చేసి పేదలకు ఇందిరా గాంధీ మంచి చేశారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా? దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా?'అని అన్నారు. రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా?గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా? అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా?గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు?'అని సీఎం ప్రశ్నించారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనం

(మొదటి తరువాయి)

బలోపేతానికి కృషి చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించారు. కానీ 9 నెలల మీ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రో÷-లడెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. క గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కేసీఆర్ గారి పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు మీ పాలనలో సమస్యలకు నిలయాలుగా మారాయి.

# నేడు, రేపు మద్యం దుకాణాల బంద్

(మొదటి తరువాయి)

నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలో అన్ని రకాల మద్యం షాపులను(వైన్స్, కల్లు దుకాణాలు, బార్లు, బార్ అండ్ రెస్టారెంట్లు) మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌ల అదనపు ఇన్‌స్పెక్టర్‌లకు అధికారం ఇవ్వనున్నారు. అయితే స్టార్ హోటల్ బార్‌లు, రిజిస్టర్ క్లబ్‌లకు ఈ ఆదేశాలు వర్తించవని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు

(మొదటి తరువాయి)

భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు.కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల నిబంధనలు ఎలా ఉండాలని పార్టీలకు లేఖ రాశామన్నారు.. కొంత మంది ప్రజాప్రతినిధులు విలువైన సూచనలు చేశారు. వచ్చిన సూచనలన్నీ సమావేశంలో చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. అందరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చింది..అవి కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్రమంతా ఏ నాడు రేషన్ కార్డులు ఇవ్వలేదు . మేం పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తాం. సెప్టెంబర్ 21 నమరోసారి కేబినెట్ సబ్ కమిటీ భేటీ ఉంటుంది. ఈ నెలాఖరులోగా కేబినెట్ కమిటి రిపోర్ట్ ఇస్తుంది. అక్టోబర్ లో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రులు వెల్లడించారు.

# కాశ్మీర్‌లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

(మొదటి తరువాయి)

నిలిచిన కాంగ్రెస్.. ఓటర్లను ఆకట్టు కొనేందుకు పలు హామీలతో మ్యానిఫెస్టోను విడుదల చేసింది. శ్రీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్ ఖేడా, పీసీసీ అధ్యక్షుడు తారిక్ హమీద్ కర్రా మేనిఫెస్టోను విడుదల చేశారు. రైతులు, యువత సంక్షేమమే లక్ష్యంగా పలు హామీలు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే.. అన్ని పంటలకు బీమా కల్పించడంతో పాటు కిలో యాపిల్‌కు కనీస మద్దతు ధర రూ.72 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. భూమిలేని, కౌలుదారులకు ఏడాదికి అదనంగా 4వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్న భూమిలేని రైతులకు 99ఏళ్ల లీజును కూడా ఏర్పాటు చేస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం. అర్హులైనవారికి నెలకు రూ.3500 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం. రైతులకు 100 శాతం సాగునీరందేలా అన్ని జిల్లా స్థాయి నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.2,500 కోట్ల నిధిని ఏర్పాటు చేస్తాం' అని హామీ ఇచ్చారు.

# 40వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

(మొదటి తరువాయి)

పనిచేస్తున్నామని అన్నారు. అలాగే రైతులకు సోలార్ పవర్ ద్వారా అందించే కార్యక్రమం చేపట్టామని అన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన ప్రారంభమైన నాలుగో ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సిటీ, ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఇంటెలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ సుస్థిర సాంకేతికత చుట్టూ రాష్ట్రాభివృద్ధి కేంద్రీకృతమై ఉంది. కీలక పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో రెండు ప్రధాన హైడ్రో ప్రాజెక్టులు ఉన్నాయని, ఇక్కడ పంప్డ్ స్టోరేజ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే వారంతా హైదరాబాద్‌కు రావాలని డిప్యూటీ సీఎం కోరారు.

# తెలంగాణ తల్లి విగ్రహాలకు నేడు పాలాభిషేకం



(మొదటి తరువాయి)

నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

# గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ 135, మొత్తం జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు అందుబాటులో ఉంటాయని వివరించారు. నిమజ్జన ఉత్సవాలకు ప్రజలు సహకరించాలని కోరారు. వీలైనంత వరకు మంగళవారం రాత్రి లోపు నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు. హైదరాబాద్ జంట నగరాలకు సంబంధించి గణెశిష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాగణపతి నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లు పొన్నం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చామని తెలిపారు. శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో నిర్వాహకులు పూజ కార్యక్రమాలు చేశారన్నారు. మంగళవారం నిమజ్జన ఘట్టమని.. భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. 360 క్రేన్లు హైదరాబాద్ మొత్తం ఏర్పాటు చేశామని తెలిపారు. మొబైల్ క్రేన్లు కూడా ఉన్నాయన్నారు. అవసరమైన ప్రాంతాలకు తరలించడానికి ప్రత్యేక అధికారులు ఉన్నారని చెప్పారు. ఎక్కడైనా ఏమైనా ఇబ్బంది వస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంగళవారం ఉదయం ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని.. ఇప్పటికే పనులు జరుగుతున్నాయన్నారు. సమయానికి నిమజ్జనం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. ఎల్లుండి వర్కింగ్ డే అని ఆలోపు నిమజ్జనం పూర్తి చేసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మధ్యాహ్నం మహాగణపతి గంగమ్మ ఒడికి చేరనున్నారు. నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా ఈరోజు ఉదయం ఖైరతాబాద్ గణనాథుడి వద్ద కర్ర తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే మహాగణపతి వద్దకు శోభాయాత్ర ట్రక్కు చేరుకుంది. సోమవారం బడా గణెశిష్ దర్శనానికి భక్తులకు అనుమతి నిరాకరించారు. నాలుగు వైపులా బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. దర్శనం నిలిపివేత విషయం తెలియక బడా గణెశిష్ వద్దకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. అనుమతి లేకపోవడంతో భక్తులు నిరాశగా వెను తిరిగారు. మరోవైపు ట్యాంగ్‌బండ్ వద్ద గణెశిష్ నిమజ్జన కార్యక్రమం కొనసాగుతోంది. హుస్సేన్ సాగర్ చుట్టూ భారీగా క్రేన్లు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎ÷-లాజా, జలవిహార్, బేబీ వాటర్ పాండ్ వద్ద క్రేన్లు ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్ చుట్టూ మె?త్తంగా 31 క్రేన్లు ఏర్పాటు అయ్యాయి. క్రేన్ నంబర్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరుగనుంది.

# మజ్లిస్‌కు భయపడే విమోచనపై వెనకడుగు

(మొదటి తరువాయి)

జిల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి బండిసంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణెశిష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.. హిందువుల పండుగులకే ఆంక్షలు, బంధనలు ఎందుకు అని ప్రశ్నించారు. సెప్టెంబరు 17వ తేదీన నరేంద్ర మోడి పుట్టినరోజు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలలో జరుపుకోవాలన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవం.. తెలంగాణకి స్వాతంత్ర్యం వచ్చినరోజు అన్నారు. రజాకార్ల అరచకాలని మనం ఎప్పుడూ మరిచిపోలేం.. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా తెలంగాణ విమోచన దినోత్సవం జరుపడం లేదని విమర్శించారు. ఎంఐఎం పార్టీకి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు భయపడి సెప్టెంబర్ 17ని జరపడం లేదన్నారు. వీరుల బలిదానాలని, త్యాగాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ మరిచిపోతున్నాయని బండి సంజయ్ అన్నారు. ఇక, అసదుద్దీన్ ఓవైసీ పేదల గొంతుక ఎలా అవుతాడని రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఎవరికి సేవ చేసాడు, ఓవైసీ కాలేజీని హైడ్రా ఎప్పుడు కూల్చుతుంది అని అడిగారు. ఎవరూ అధికారంలో ఉంటే వారి సంకలోకి వచ్చి కొమ్ముకాసే పార్టీ ఎంఐఎం.. మేమంతా సర్దార్ పటేల్ వారసులం.. మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆగష్టు 15 లాగా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామని ఆయన అన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# చంద్రబాబు నాయుడు పై పిచ్చి కూతలుకూసే కౌశిక్ రెడ్డి ఖబడ్దార్ ....

### -టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్.

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో కౌశిక్‌రెడ్డి, గాంధీల మధ్య జరుగుతున్న వివాదాల మధ్యలోకి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రస్థావన తీసుకొచ్చి నిందలు మోపడం సిగ్గుచేటు. కౌశిక్‌రెడ్డి బుద్ధిహీనతతో, జ్ఞానహీనతతో మాట్లాడడాన్ని టీటీడీపీ రాష్ట్ర నాయకులు పోగుల సైదులు గౌడ్ ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ పబ్బంగడుపుకోవడానికి చంద్రబాబు ప్రస్థావన తీసుకురావడం ఆ పార్టీకి అలవాటుగా మారింది. గతంలో అనేక సందర్భాలలో చంద్రబాబు కి



సంబంధంలేని విషయాలలో కూడా చంద్రబాబు పై నిందలు మోపి చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీసి, తద్వారా తెలుగుదేశం పార్టీని దెబ్బతీయాలనే నీచ రాజకీయాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. రాష్ట్రాలుగా విడిపోయినా రెండు తెలుగు రాష్ట్రాలు దేశంలో నెంబర్‌వన్‌గా ఉండాలనేదే తెలుగుదేశం పార్టీ విధానం. మా నాయకుడు చంద్రబాబు ఈ విషయాన్నే అనేక సందర్భాలలో చెప్పడం కూడా జరిగింది అంటే నిన్నటి దాకా మీరు జగన్‌మోహన్‌రెడ్డి డైరెక్షన్‌లో పని చేశారా అని ప్రశ్నించారు హైదరాబాద్ సికింద్రాబాద్‌తో పాటు సైబరాబాద్‌ను అభివృద్ధి చేసి మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ దిగ్గజకంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు దే. ఈ విషయాన్ని మీ నాయకుడు కేటీఆర్ రే ఒప్పుకున్నారు. ఓడిపోయిన బీఆర్ఎస్ నాయకులకు ఇప్పటికీ బుద్ధి రావడం లేదు. ప్రాంతీయ విబేధాలను రెచ్చగొట్టే విధంగా ఇటువంటి చిల్లర మాటలు మరోసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిన్నాం అన్నారు.

## బాల గణనాథుడిని దర్శించుకున్న చెన్నూరు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ జాడి రాజేందర్



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**

చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామం ఎస్బిఐ బ్యాంకు దగ్గర నవరాత్రోత్సవాల్లో భాగంగా బాల గణేష్ మండలి కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ బాల గణేష్ ని దర్శించుకున్న చెన్నూరు మండల యువజన కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ జాడి రాజేందర్, విఘ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, చెన్నూరు నియోజవర్గ ప్రజలు, ప్రజలందరినీ అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో చూడాలని ప్రార్ధించారు. నవరాత్రోత్సవాలను శాంతియుత, వాతావరణం లో నిర్వహించుకోవాలని, ఆయన కమిటీ వాళ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పూజారి కమలాకర్, రవిచందర్, ప్రవీణ్, రోకోధర్, రాజేష్, హర్ష, విజ్ఞవ్, మయూన్, శ్రవణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులు మృతుడు రవి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బూడిది రవి (మండల కాంగ్రెస్ నాయకులు బూడిది శేఖర్ తమ్ముడు) అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతుడు బూడిది రవి పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000/-ల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి,పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, నాయకులు గుండెగాని అయిలయ్య, బొబ్బల అంజి రెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు,పైళ్ళ దామోదర్ రెడ్డి, తవిటి రాములు, దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల శ్రీను, ఎలగందుల మహేష్, తొండల అనిల్, గుండెగాని కిరణ్,యాస సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడు రవి కుటుంబానికి కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం




**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బూడిది రవి అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మృతి చెందగా విషయాన్ని తెలుసుకొని మృతుని పార్ధీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయంను బాధిత కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న మండల బీఆరెస్ నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, కోరే భిక్షపతి,గడ్డం దశరథ , సోలిపురం అరుణ, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, బీఆరెస్ నాయకులు ఎండీ అజీమ్,నాతి రాజు,సోలిపురం శ్రీనివాస్ రెడ్డి,కొల లక్ష్మయ్య, బోడిగె వెంకన్న,గుండేగాని సత్తయ్య, కొండపల్లి అబ్బసాయిలు, సామ శ్రీనివాస్ రెడ్డి,నాతి స్వామి, భిక్షపతి, గుండేగాని మల్లయ్య,బూడిది స్వామి, వెంకన్న, పంజాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఎడ్ల రమేష్ కుమార్ నియామకం

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మిర్యాలగూడ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎడ్ల రమేష్ కుమార్ నియమించడం జరిగింది. ఈ నియామకం తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి మరింత బలం చేకూర్చే విధంగా ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నియామకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ (మాజీ ఎమ్మెల్యే) కు రమేష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ, "పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఎస్సీ వర్గాల అభివృద్ధికి పాటుపడతాను. పార్టీ మార్గదర్శక ప్రణాళికలను ప్రజలకు చేరువ చేస్తానని" హామీ ఇచ్చారు. కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ, రమేష్ నియామకం బీజేపీ ఎస్సీ మోర్చాలో మరింత చైతన్యం తీసుకువస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ వర్గాల సమస్యలను పరిష్కరించడంలో రమేష్ కుమార్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకంతో బీజేపీ కార్యకర్తలు ఉత్సాహభరితంగా ఉన్నారు.

## వీరతెలంగాణ సాయుధరైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

### -డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్



**తరంగాలు న్యూస్,ఆలేరు ఆర్సీ:**

నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను నేటి బిజెపి ప్రభుత్వం వక్రీకరిస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. ఆలేరు పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో డివైఎఫ్ఐ పట్టణ మహాసభ ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించి మతోన్మాద భావజాలాన్ని నేటితరం యువతకు తప్పుడు పద్ధతులలో చూపించి యువతను చరిత్రను మోసం చేయాలని కుట్ర బిజెపి చేస్తుందని వారు అన్నారు. నాడు నైజాం సర్కారు వ్యతిరేకంగా పోరాడి అనేకమంది కమ్యూనిస్టు యోధులు ప్రాణాలు అర్పించారని వారి ఆత్మ బలిదానాల ఫలితంగానే నేడు స్వేచ్ఛ స్వాతంత్ర వాయువులు అనుభవిస్తున్నామని, దీన్ని వ్యతిరేకిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చరిత్రను మార్చాలని కుట్ర చేస్తుందని వారు అన్నారు. ఈ నేపథ్యంలో వీర తెలంగాణ సాయుధ రహితంగా పోరాట స్ఫూర్తిని తీసుకొని యువత పోరాటాలకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలొ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చెన్న రాజేష్, పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ కుమార్, మాదాని నవీన్, యాట సందీప్, ఆలేటి రాము, ఎండి అఖిల్, యాసారపు ప్రసాద్, గాడిపల్లి ప్రశాంత్, దండు నాగరాజు, మంగళపల్లి శివకుమార్, ఎండి బాబా నూరుద్దీన్, ఆర్ వినయ్, సన్నీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు జాతీయ నంది అవార్డు అందుకున్న చల్లా ప్రతిభా రెడ్డి

### -పలువురు ప్రశంసలు



**తరంగాలు/ఖమ్మం టౌన్/**

ఖమ్మం నగరం ముస్తఫా నగర్ కు చెందిన జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి సామాజిక సేవారంగంలో విశేష కృషి చేసినందుకు గాను తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారం లభించింది. సోమవారం విజయవాడలోని బాలోత్సవ భవన్ లో గిడుగు వెంకట రామమూర్తి జయంతి ఉత్సవాల సందర్భంగా కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ న్యూఢిల్లీ వారి సహకారంతో తెలుగు వెలుగు సంస్థ చేపట్టిన తెలుగు వెలుగు జాతీయ నంది అవార్డు పురస్కారం సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పోలోజి రాజ్ కుమార్, అద్దంకి నాగరాజు అధ్యక్షతన చందు సాంబశివరావు మాజీ ఇస్రో నాసా శాస్త్రవేత్త, కత్తి వెంకటేశ్వర్లు అధికార భాషా సంఘం సభ్యుడు ఆంధ్రప్రదేశ్ చేతుల మీదుగా చల్లా ప్రతిభా రెడ్డికి జాతీయ నంది అవార్డు పురస్కారాన్ని ప్రధానం చేశారు. తెలుగు వెలుగు జాతీయ నంది అవార్డు అందుకున్న సందర్భంగా చల్లా ప్రతిభా రెడ్డి కి 18వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ముందు ముందు ఇలాగే మరెన్నో సామాజిక సేవలు చేయాలని మరెన్నో అవార్డులు అందుకోవాలని అభినందిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, ఒడిస్సా, రాష్ట్రాల అవార్డు గ్రహీతలు గుర్రం జాషువా కవి వారసురాలు అమృతపూర్ రేవతి, ఝాన్సీ లక్ష్మీబాయి వారసాలు శాంతాబాయి, మండలి లక్ష్మణ్ బాబు, శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం మాజీ సభ్యులు కొండ్రు సుధాకర్ బాబు, తదితరులున్నారు.

## సాయుధ పోరాట చరిత్ర వక్రీకరణను తిప్పికొట్టండి

### -సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగన్న





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా, నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సాయుధ పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగన్న మాట్లాడుతూ, సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. జూలకంటి రంగన్న మాట్లాడుతూ, "తెలంగాణ సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రధాన మూలస్థంభం. ఈ పోరాటంలో రైతులు, కార్మికులు, పేద ప్రజలు పాల్గొని నిజాం శాసనాన్ని తిప్పికొట్టారు. కానీ ఈ చరిత్రను కొన్ని వర్గాలు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. సాయుధ పోరాటంలో పేదల అణచివేతను అరికట్టేందుకు, వారి హక్కులను సాధించేందుకు రైతులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. ఈ పోరాటంలో మహిళల భాగస్వామ్యం కూడా ఎంతో విలువైనది," అని చెప్పారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, "సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు ఏయే ప్రయత్నాలు జరిగితే వాటిని తిప్పికొట్టడం మన బాధ్యత. నిజమైన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి. ఈ పోరాటం ద్వారా సార్వజన హక్కులు, సమానత్వం, న్యాయం వంటి అంశాలు ముందుకు వచ్చాయి. మన ఉద్యమాలు ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఉంది, అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే నీవు కనబడకుండా పోతావు

**-కాంగ్రెస్ సోషల్ మీడియా షేక్ అబ్దుల్ రహమాన్**



**తరంగాలు / పాలేరు ఆర్సీ :-** సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకపోతే తెలంగాణ రాష్ట్రంలో నీ సొంత నియోజకవర్గంలో కూడా తిరగలేవు. ఒకవైపు ఆడవాల్లు చీర గాజులు వేసుకోవడానికి తప్ప దేనికి పనికిరాని సంబోధిస్తూ ఆడవారిని వంట గదికే పరితమ అన్నట్లుగా కించపరుస్తూ మరోవైపు బిడ్డ రేవంత్ రెడ్డి అని ఏకవచనంతో సంబోధిస్తున్న కౌశిక్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నాం. కార్యకర్తలు తలుచుకుంటే నీవు ఇంటి నుంచి కూడా బయటికి రాలేవని నీ రౌడీయిజం నీ గుండాయిజం నీ కేసీఆర్ దగ్గర చేసుకో అంతేగాని కాంగ్రెస్ పార్టీ జోలికి కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే మాత్రం నీకు రోజులు దగ్గర పడ్డట్టే నీవు రౌడీ అని లంగా దొంగ అని ఎమ్మెల్సీ పదవి నిరాకరిస్తే బిజెపి వారి కాళ్లు పట్టుకొని పదవి తెచ్చుకున్న నీచుడివి. అలాంటి నీచ రాజకీయాలు చేస్తూ మీ భార్యా పిల్లలతో కన్నీరు గార్చి ఓట్లు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని నియోజకవర్గ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి ఓట్లు వేయించుకున్న నీవు జాగ్రత్త బిడ్డ.. జాగ్రత్త అని ఖమ్మం కాంగ్రెస్ సోషల్ మీడియా మైనారిటీ నాయకులు షేక్ అబ్దుల్ రహమాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు


## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు మహా అన్నప్రసాద వితరణ

**-గణనాధుని దర్శించుకున్న రిటైర్డ్ ఎమ్మార్వో దైద నాగయ్య**

**-మహాగణపతికి ప్రత్యేక పూజలు పోశయ్య సతీమణి లక్ష్మమ్మ**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామ ఎస్సీ కాలనీ చెందిన స్పందన యూత్ యువకులు ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా బృందాలచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎమ్మార్వో దైద నాగయ్య విచ్చేసి విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు అనంతరం వల్లంపట్ల పోషయ (జూనియర్ అసిస్టెంట్)ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. అనంతరం రిటైర్డ్ ఎంఆర్ఓ మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మికభావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ గ్రామ అభివృద్ధి కోసం పూజలు,అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వల్లంపట్ల సీమోను, పటేల్ ముత్తయ్య, వల్లంపట్ల లింగయ్య, చిన్న ప్రవీణ్, తక్కెలపల్లి అంబేద్కర్, వల్లంపట్ల వెంకన్న,అశోక్ బిఆర్ఎస్ మండల యువజన నాయకుడు వలంపట్ల భరత్,రేవంత్, అధిక సంఖ్యలో భక్తులు సేవకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## బాలాజీ బంజారా యూత్ అసోసియేషన్ గణపతి లడ్డు వేలం పాట

**-గణపతి లడ్డు 1,53000 వేలకు వేలం**

**-బానోత్ రంగమ్మ & లక్ష్మణ్ నాయక్ (మాజీ ఎంపిటిసి)**



**తరంగాలు/తొర్రూరు...** రాయపర్తి మండల బాలాజీ తండా గ్రామంలో బాలాజీ బంజారా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణనాధుని లడ్డు వేలంపాట నిర్వహించారు. యూత్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ...ఉదయం, సాయంత్రం విఘ్నేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించి,నైవేద్యం సమర్పించి పాడిపంటలు చల్లగా ఉండాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు మండపం నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని లడ్డూ వేలం పాట విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఐదు సంవత్సరాలుగా ఘనంగా జరపడం జరుగుతుందని అని అన్నారు. యూత్ ఆధ్వర్యంలో గణపతి లడ్డు వేలం పాట 1,53,000 వేలకు మొట్టమొదటిసారిగా పాడిన బానోతు రంగమ్మ & లక్ష్మణ్ నాయక్(మాజీ ఎంపీటీసీ) వారి కుటుంబ సభ్యులు బానోతు క్రాంతి నాయక్, మమత, బానోద్ విక్రాంత్ మరియు వారి కుటుంబ సభ్యులు గత రెండు సంవత్సరాలుగా వేలం పాటలో పాల్గొని లడ్డు తీసుకోవడం జరిగింది అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గణపతి లడ్డు వేలం పాటలో పాల్గొని వేలం పాట పాడి లడ్డు తీసుకోవడం జరిగిందని అన్నారు. గణపతి లడ్డు వేలం పాటకి సహకరించిన ప్రతి ఒక్కరికీ మండపం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాబు నాయక్, బానోత్ శ్రీనివాస్, బానోత్ సోమ్లు నాయక్, బానోత్ జనార్ధన్, గూగుల్ టప్పయ్య, మరియు యూత్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ రమేష్ దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన..

**-నల్లమోతు భాస్కర్ రావు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతి పరిధిలో గల కేశవనగర్‌కు చెందిన నిమ్మగడ్డ రమేష్ ఇటీవలే మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం ఆయన దశదిన కర్మ కార్యక్రమం వారి స్వగృహంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై నిమ్మగడ్డ రమేష్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, “నిమ్మగడ్డ రమేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి మనోధైర్యం చేకూరాలని ఆశిస్తున్నాను” అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండమని సాంత్వన చెప్పారు. ఈ కార్యక్రమంలో బారెడ్డి అశోక్ రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, చిన్నం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**-రోటరీ క్లబ్ ఆఫ్ బెంగళూర్ సహకారంతో**

**-బాధితులను ఆదుకోండి ఉదారవాదాన్ని చాటండి ప్రముఖ వ్యాపారవేత్త ఈశ్వర ప్రగడ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మున్నేరు వరద ముంపు ఖమ్మం ప్రజలను అతలాకుతలం చేసిందని,ఈ వరద ముంపులో అనేకమంది ప్రజలు సర్వం పోగొట్టుకొని కట్టు బట్టలతో నిలిచారని అలాంటి వారిని ఆదుకోవడానికి పెద్ద మనసుతో దాతలు మరింత ముందుకు రావాలని ప్రముఖ వ్యాపారవేత్త హీరో హోండా షోరూం అధినేత ఈశ్వర ప్రగడ హరిబాబు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ బెంగళూర్ అధ్యక్షులు పవిత్రన్ అందించిన ఆర్థిక సహకారంతో ఆదిత్య ఫౌండేషన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బరాజు అచ్యుత రామారావు సేవాభావంతో వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. ఆదివారం స్థానిక వెంకటేశ్వర నగర్ ప్రాంతంలోని బీరప్ప గుడిలో బొక్కల గడ్డ తదితర ప్రాంత నివాసంలోని 104 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద పంపు నుండి ఇప్పుడిప్పుడే ప్రజలు కోలుకొని సాధారణ జీవన విధానంలోకి వస్తున్నారన్నారు. మానవత దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బెంగళూరు అధ్యక్షులు పవిత్రన్, ఆదిత్య ఫౌండేషన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బరాజు అచ్యుత రామారావు వైద్యశాఖ రిటైర్డ్ ఉన్నతాధికారి డాక్టర్ సోమరాజు, సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, నగర అధ్యక్షులు నూకల మోహన్, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి, భువనవిజయం జిల్లా అధ్యక్షులు వేంకట రాణా ప్రతాప్, తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీరప్ప దేవాలయం కమిటీ చైర్మన్ దేవర వెంకన్న, రేగు లింగస్వామి,జెట్టి కృష్ణయ్య,నాలం సతీష్ ఆళ్ళ సాయికిరణ్, మారాటి ఆదయ్య,మోటే కుమార్, సైదులు,నాగులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరూ మహానుభావులు అసువులు బాసినారు. ఆ అమరవీరుల ఆశయలను కొనసాగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలన్నారు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం,కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి,కామ్రేడ్ చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి వారికి జోహార్లు అర్పించినారు. నిజాం నిరంకుశ పాలన ఫ్యూడల్ వ్యవస్థకు, దోపిడీకి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన అమరవీరుల అడుగుజాడల్లో ఆశయ సాధన కోసం నడవాలని నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలిపించిన మహావీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొహినుద్దీన్ పిలుపుని అందుకున్న గ్రామాలలో ప్రజలు కారంపొడి రోకలి బండలతో నిజం ప్రభు,దొరల,భూస్వాముల, పెత్తందార్ల కబంధ హస్తాల్లో ఉన్న ఒక్కొక్క గ్రామాన్ని విముక్తి చేసుకుంటూ దాదాపు 3000 గ్రామాలను విముక్తి చేయబడ్డాయని, భూస్వాముల నుండి10 వేల ఎకరాల వరకు భూమిని పేద ప్రజలకు పంపిణీ చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి మారుపాక వెంకటేశం, మండల సహకార్యదర్శి బత్తిని నరేష్, మండల కార్యవర్గ సభ్యులు సోలిపురం లింగారెడ్డి, జల్ది రాములు,జక్క దయాకర్ రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య,సుంకరి రామచంద్ర ,మారూపక స్వామి, ఎండి నహీం,సిపిఐ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి మండల కౌన్సిల్ సభ్యులు కూరెళ్ల మచ్చ గిరి, మారుపాక మల్లేష్,అంభోజు రాములు, సుధ గాని పృధ్వి, తాళ్లపల్లి నరసయ్య, మరిపెల్లి రాములు ,భాషాబోయిన జన్నయ్య, చంద్రయ్య,సుధా గాని ఆగయ్య,గోపనమైన గోపాల్, బత్తిని లింగయ్య, ఎస్ఆర్ చెంద్రమౌళి, కె రామనర్సయ్య, యువజన నాయకులు భాష బోయిన నరేందర్, బుర్ర ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకదంత యూత్ అసోసియేషన్ గణేష్ నిమజ్జన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ పోచమ్మ బస్తీ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏకదంత యూత్ అసోసియేషన్ వారి ఘననాతుడి నిమజ్జన వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గణపతి లడ్డులను అసోసియేషన్ సభ్యులు వేలం పాట వేశారు. ఈ పాటలో మొదటి లడ్డును దేవేందర్ కట్టమైసమ్మ బస్తికి చెందిన అంబదాస్ కుమారుడు ఖాజా భాయ్ 30 వేలకు దక్కించుకొగా, రెండో లడ్డును జగద్గిరిగుట్టకు చెందిన సున్నం సాయికుమార్ ముదిరాజ్ 21 వేలకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన లడ్డు లాటరీలో సున్నం లక్ష్మి విన్నర్ నిలిచి లడ్డును దక్కించుకున్నారు.. వీరికి అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి లడ్డులను అందజేశారు. ఈ నిమజ్జనం వేడుకల్లో చిన్నారులు, యూత్ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదనంతరం కూకట్పల్లి ఐడిఏల్ రంగాధముని చెరువులో గణేశుని నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ వేడుకల్లో ఏకదంత యూత్ సభ్యులు, బస్తీ వాసులు, భక్తులు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# మాట తప్పిన మీ మామ గుండెల్లో నిదురపో

**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
నోరు దగ్గర పెట్టుకోని మాట్లాడాలని లేదంటే తెలంగాణ ప్రజలు నాలుక కొస్తారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హరీష్ రావును హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పెద్ద సన్యాసులన్నారు. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని చీ కొట్టి అసెంబ్లీ,ఎంపీ ఎన్నికల్లో ఓడగోట్టి ఇంట్లో కూర్చోబెట్టిన మీకు బుద్ధి రాలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మీ డ్రైనేజీ వాసన నోరుతో సన్యాసి అనే పదాలతో నోరు పరేసుకొంటే జాగ్రత్త అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తే గుండెల్లో పండుకుంటా అన్న నువ్వు ఎక్కడ పడుకున్నావ్ అని ప్రశ్నించారు. గతంలో మీ మామా లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తా అని చెప్పి మాట తప్పిన మీ మామా గుండెల్లో నిద్రపో అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ విముక్తి చేసిన ఘనత రేవంత్ రెడ్డిది అన్నారు. హరీష్ రావు సన్యాసి నువ్వు సిద్ధిపేటలో మెదక్ లో నిలపడు ఈ సారి చిత్తు చిత్తుగా ఓడగొడతారని అన్నారు. మాల్లోక్కసారి రేవంత్ రెడ్డి పై మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హెచ్చరించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వర్ గుప్తా మాతృమూర్తి రాధమ్మ దశదిన కర్మలో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరియు రాజపేట మండలం బేగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి కాసుల భాను తాత సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విరమల్ల దశదినకర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ప్రజలు కోరుకుంటే మళ్ళీ సర్పంచ్ బరిలో ఉంటా...

**-మాజీ సర్పంచ్ సుధాకర్**



**తరంగాలు/ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి:**
ప్రజలు కోరుకుంటే మళ్ళీ సర్పంచ్ బరిలో ఉంటానని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలం అగరగూడ మాజీ సర్పంచ్ సుధాకర్ అన్నారు.సోమవారం అగరగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ సుధాకర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అగరగూడ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తే గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా ఎన్నుకున్నారని తెలిపారు.విజయం సాధించిన తరువాత ప్రభుత్వం గ్రామ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ప్రతీ పథకాన్ని అమలుచేసి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహాయ,సహకారాలతో మా గ్రామంలో అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని, గ్రామంలో ఇంకా చేయవలసిన అభివృద్ధి పనులు ఉన్నాయాన్నారు.మా గ్రామ ప్రజలు రాబోయే సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా నన్ను తిరిగి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామానికి అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పిస్తానని ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సుధాకర్ ప్రజలను కోరారు.

## యాదాద్రి స్టార్ వన్ లో

**-51 వేలకు లడ్డు దక్కించుకున్న అభినవ్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురం ఫేస్ 2 యాదాద్రి స్టార్ వన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం లంబోదరుడి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన లడ్డు వేలం పాటలో అభినవ్ కోటగడ్డ 51000/ వేల రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి నిమజ్జన ఊరేగింపును భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడి వద్దకు చేర్చారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, గోపాల్, శ్రీనివాస్, లక్ష్మణరావు గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ కోటగడ్డ, నర్సింలు కోటగడ్డ, సాయి తేజ, సాయి చరణ్, శ్రావణ్ కుమార్ , సామెల్, వెంకటేష్ గౌడ్, గిరి వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ సాయుధ పోరాట కేంద్రాల సందర్శనను జయప్రదం చేయండి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
సిపిఎం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఈనెల 17న జరుగు సాయుధ పోరాట కేంద్రాల సందర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో కోరారు.సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆనాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కేంద్రాల్లో అమరుల స్థూపాలను,కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించడం జరుగుతుందని తెలిపారు.మండల పరిధిలోని పహిల్వాన్ పురం,రెడ్ల రేపాక,పులిగిల్ల,సుంకిషాల గ్రామాల్లో జరిగే సభల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటారని ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, గ్రామశాఖకార్యదర్శులు,ప్రజా సంఘాల నాయకులు పార్టీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

## దుర్గమ్మ గుడికి ఎలక్ట్రికల్ సామాగ్రి అందజేత.



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం తౌర్య తండా గ్రామ పంచాయతీ పరిధి చంద్రు తండా, దుబ్బ తండా లోని దుర్గమ్మ గుడికి తండాకు చెందిన హార్టికల్చర్ అధికారి వాంకుడోత్ రమేష్, రూ.6 వేల విలువైన ఎలక్ట్రికల్ సామాగ్రిని అందజేసినట్లు గ్రామానికి చెందిన పిఎసిఎస్ కేసముద్రం డైరెక్టర్ గుగులోత్ రాంజీ నాయక్, తెలిపారు. గ్రామానికి చెందిన దుర్గమ్మ గుడి లో ఎలక్ట్రికల్ సామాగ్రి పూర్తిగా ధ్వంసమై పోయిన విషయాన్ని వాట్సఅప్ గ్రూప్ లో తెలుపగా డెహ్రాడూన్ వేదికగా పనిచేస్తున్న సంకల్పతరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా హార్టికల్చర్ ఆపరేషన్ మేనేజర్ గా కర్ణాటక లో పనిచేస్తున్న వాంకుడోత్ రమేష్, ముందుకు వచ్చి గుడికి కావలసిన లైట్లు, సర్వీస్ వైర్ అందజేసి గుడి ముందు చెట్లను శుభ్రం చేయడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సేవా భావం కల వాంకుడోత్ రమేష్, తండా లోని పలువురికి ఆదర్శంగా నిలుస్తూ,నఫహచ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్ తదితర విద్యా సామాగ్రిని కూడా గతంలో అందజేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన మాలోతు రాము, వాంకుడోత్ రవి, విజేందర్, రవీందర్, లాలు తదితరులు రమేష్, కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజపేట మండలంలో పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో సోమవారం రోజు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యటించారు. మండలంలోని దూదివేంకటపూర్, రఘునాధపూర్ గ్రామల్లో నెలకొల్పిన గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు గణనాథుల వద్దకు వచ్చిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం శాలువాతో సన్మానించి ప్రసాదాన్ని అందజేశారు.

## శ్రీ సిద్ధి వినాయక అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం**
కేసముద్రం మండల కేంద్రంలోని ఆమీనాపురం గ్రామం, సిద్ధి గణపతి నవరాత్రుల, ఉత్సవాల సందర్భంగా, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, నిమజ్జన ఘట్టం అయినందున భక్తిశ్రద్ధలతో గణనాధుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, నిమర్జనానికి వెళ్లే ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించండి దేవుని యొక్క నిమర్జనం సమయం లో చెరువులలోకి ఎట్టి పరిస్థితుల్లో దిగకూడదు ఎలాంటి ప్రమాదాలు జరిగినా పోలీస్ శాఖ వారికి వెంటనే సమాచారం ఇవ్వండి, దేవుడు యొక్క ఊరేగింపు కార్యక్రమంలో ఇలాంటి సంఘర్షణలు జరగకుండా చూసుకోవాలన్నారు.అనంతరం కోలాటం ఆడే మహిళలకు బహుమతులను బహుకరించారు.కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు దస్రు నాయక్, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కూరెల్లి సతీష్, ముదిగిరి సాంబయ్య, దామర కొండ ప్రవీణ్, తరాల వీరేష్ యాదవ్, ప్రభురాణి, లింగాల నేతాజీ, కడారి నాగేంద్రబాబు, శీను, పందుల సారయ్య, మందుల కిష్టమూర్తి, రమేష్, పానుగంటి విష్ణు, మండల నాయకులు జిల్లా నాయకులు, పాలు గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ జడ్పిటిసిలు యూత్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకటి రంగారెడ్డి అన్నారు స్థానిక హౌసింగ్ బోర్డులో ఆయా వార్డుల శాఖల మహాసభలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా వార్డులలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో ద్వారా ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ కార్యకర్తలు ఆయన వార్డులలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలను సమీకరించి ప్రజాద్యమాలు చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. మహాసభల ద్వారా నూతనంగా ఎన్నికైన కమిటీలు పార్టీ బలోపేతం కోసం పాటుపడాలని కోరారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీశ్ చంద్ర వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సీనియర్ నాయకులు గాదె పద్మ, జిల్లా కమిటీ సభ్యులు పరుశురాములు, వరలక్ష్మి,ఎండి అంజాద్, నాయకులు అరుణ గాయం వెంకటరమణారెడ్డి, అమీనా బేగం, రాజ్యం, వెంకన్న, అచ్చాలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి కి ఘన నివాళులు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
సిపిఎం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో,భారత కమ్యూనిస్టు ఉద్యమాల దిక్సూచి, వర్గ పోరాటాల సవ్యసాచి అయినా సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి పీడిత ప్రజా పోరాటాలకు సెక్యులర్ భారత వానికి తీరని లోటు అని సిపిఎం కేసముద్రం మండల కమిటీ కార్యదర్శి మొడెం వెంకటేశ్వర్లు, కొనియాడారు.సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించడం జరిగింది. సంతాప సభలో మోడం వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ఏకసంతాగ్రహి స్థిత ప్రజ్ఞుడు నిస్వార్థపరుడు అయిన సీతారం ఏచూరి మరణం లోటు పూడ్చలేనిదని భవిష్యత్ తరాలు వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి ఈ దేశ సమగ్రత, సమైక్యతలు ,కాపాడి జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారానే ఏచూరికి ఘనమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని అన్నారు. ఈ సభలో జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, అల్పుగొండ, సావిత్ర, జల్లే జయరాజు, మరియు ఉప్పలయ్య ,లక్ష్మయ్య ,గంట దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండలంలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి.

**-బి.ఆర్.యస్ నేతల డిమాండ్...**



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ:** నెక్కొండ మండలంలో సివిల్ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని బి.ఆర్. ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలం లో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకత్వం ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హెల్త్ హబ్ గా తయారు చేయడం జరిగిందని అన్నారు. అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా నెక్కొండ మండలానికి కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేత ప్రతిపాదనలో సిద్ధం చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు కావున ఇప్పుడున్న ప్రభుత్వం నెక్కొండలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్,గాదె భద్రయ్య,కారింగుల సురేష్ గౌడ,పొడిశెట్టి సత్యం,తోట సాంబయ్య,బక్కి కుమారస్వామి, బాధవత్ రవి,ప్రభాకర్,జుట్టుకొండ వేణు,ఈదునూరి వెంకన్న, పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,శ్రీనాథ్,శ్రీనివాస్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ తో రైతులకు ఎంతో ప్రయోజనం.

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**



**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/** కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు రైతుల కోసం ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి కలెక్టర్ ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎకరం,రెండు ,మూడు ఎకరాలతో పాటు ఒక సెంటు భూమి ఉన్న రైతులు సైతం లక్ష రూపాయల వరకు ఆదాయం పొందడం ఎలా అనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులు ఎన్ని పనులు ఉన్నా ఈ ఎగ్జిబిషన్ ను తిలకించి అవగాహన పొందాలని సూచించారు. అగ్రికల్చర్,హార్టికల్చర్, డిఆర్డిఏ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతో ఆకర్షణగా నిలిచాయని, అధికారులు సైతం అన్ని అంశాలను రైతులకు కూలంకషంగా వివరిస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధిలోకి తేవడమే లక్ష్యంగా జిల్లాలో సరికొత్త విధానాలను ప్రవేశపెడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయం చేయడానికి జిల్లాలో అన్ని రకాల వనరులు రైతులకు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్,ఢిల్లీ వంటి మహానగరాలలో ఈ స్టాల్స్ ఇంతకుముందు ఏర్పాటు చేసే వారని, జిల్లా రైతుల కోసం తొలిసారి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ కు రైతులు హాజరై పూర్తి అంశాలపై అవగాహన పొంది వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించాలని తెలిపారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి అవసరమైన అనేక అంశాలు ఈ అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరవతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం కోసం జిల్లా రైతులకు కావలసిన అన్ని వనరులను చేకూరుస్తున్నారని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఎన్ని రకాల కొత్త పోకడలు ఉంటాయనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా తెలిసిందని ఎమ్మెల్యే చెప్పారు. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. ఆయిల్ ఫామ్ తో పాటు ఇతర పంటలను సాగు చేసేందుకు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఇలాంటి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ను జిల్లాలో తొలిసారిగా ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ ను అభినందించారు. రైతులు



తక్కువ ఆదాయంతో పంటలను సాగుచేసి, ఎక్కువ ఆదాయం పొందే విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, రైతులు,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# దోరేపల్లి కోటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ,కాంగ్రెస్ నేతలు





**-బిఆర్ఎస్ బురద రాజకీయాలు మానుకోవాలని**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నగరం 48వ డివిజన్ గణేష్ నగర్ కు చెందిన దోరేపల్లి కోటయ్య గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు కోటయ్య కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్ తదితరులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వం తరపునుండి ఆర్థిక సహాయం కూడా బ్యాంకులో జమ అయిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు తెలిపారు. కోటయ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ప్రభుత్వం తరపున చెందాల్సిన లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వరద బాధితులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి బాధితులకు అండగా ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వం నుంచి సకాలంలో బాధితులందరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు గుండెపోటుతో చనిపోయిన కోటయ్య మరణాన్ని అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ నేతలు బురద రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం సకాలంలో స్పందించి అన్ని చర్యలు తీసుకుంటునా బీఆర్ఎస్ నేతలు మాత్రం గుడ్డిగా ఆరోపణ చేస్తూ బాధితులను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు బాధితులకు అండగా నిలవాల్సిన రాజకీయ నేతలు భయభ్రాంతులకు గురి చేసే ప్రకటనలు చేయటం ఆందోళన కు గురి చేయటం దురదృష్ట పరిణామ క్రమం అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇకనైనా వరద బాధితులను ఇబ్బంది పెట్టే తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయటం మానుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఖమ్మం నగరం ఓబీసీ సేల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, 48 డివిజన్ అధ్యక్షుడు బోజడ్ల సత్యనారాయణ, సాయికిరణ్ రామకృష్ణ, శివ, ఉపేందర్,నవీన, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం పిహెచ్సి ని సందర్శించిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణాన్ని, అన్ని గదులను సందర్శించారు. అలాగే రికార్డులను పరిశీలించి, సీజనల్ వ్యాధులకు సంబంధించిన అనేక విశాల పట్ల రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అలాగే వాటి బారి నుండి జాగ్రత్తగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మురళీధర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రమీల, ఎన్.సి.వి.బి.డి.సి.పి సుధీర్ రెడ్డి, ఎన్సీడీ పిఓ నాగేశ్వరరావు, ఎం.సి.హెచ్.పి.ఓ సారంగం, సి.హెచ్.ఐ.పి ఓ లక్ష్మీనారాయణ, గండంపల్లి పిహెచ్సి విజయ్ కుమార్, పిహెచ్సి రాజ్ కుమార్, మహబూబాబాద్ యుపిహెచ్సి విజయ్ కుమార్, కేసముద్రం పిహెచ్సి నంబి కిషోర్, కేసముద్రం పిహెచ్సి శ్రావణ్ కుమార్, ధనసరి పిడిఎమ్ఓ శ్రీకాంత్, తాళ్లపూస పల్లి పిడిఎమ్ఓ స్పందన, తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమారు గౌడును మర్యాదపూర్వకంగా కలిసిన పోలగాని వెంకటేష్ గౌడు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** హైదరాబాద్: పీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమారు గౌడును సోమవారం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపయన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మహేష్ కుమారు గౌడు వెంకటేష్ గౌడును సన్మానించి, ఆయన చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. “మీరు నిత్యం కష్టపడి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా చేస్తున్న కార్యక్రమాలను నేను వాట్సాప్ ద్వారా చూస్తున్నాను. మీరు పార్టీకి నిలయమైన నేతగా పనిచేస్తున్నారు,” అని పీసీసీ అధ్యక్షులు పేర్కొన్నారు. మహేష్ కుమారు గౌడు వెంకటేష్ గౌడుకు రానున్న రోజుల్లో పార్టీ భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. “మీ వంటి యువ నాయకులకు పార్టీ పునర్నిర్మాణంలో కీలక పాత్ర ఉంటుందని నేను నమ్ముతున్నాను,” అని అన్నారు. వెనకటేష్ గౌడు సీనియర్ నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలు, కష్టపడి పని చేసే వారికి న్యాయం చేయాలని పీసీసీ అధ్యక్షునికి విన్నవించారు. “పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించిన వారికి గౌరవం లభించాలి,” అని వెంకటేష్ గౌడు అన్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీలో నాయకత్వానికి సీనియారిటీకి గౌరవం చేకూర్చడం, కార్యకర్తలను ప్రోత్సహించడం వంటి అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# తిమ్మాపురం గ్రామంలో50,116 రూ,, లకు దక్కించున్న తుమ్మల దంపతులు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజు వినాయకుని మండపం వద్ద జరిగిన వేలం పాటలో లడ్డు 50,116/- రూపాయలకు వేలం పాట పాడి తుమ్మల అనిల్ కుమార్ రెడ్డి - సుప్రియ దంపతులు దక్కించుకున్నారు. వినాయకుడి దండను 3716/-లకు వేలంపాటలో దక్కించుకున్న ఏనుగు భూపాల్ రెడ్డి - కవిత దంపతులు మరియు వినాయకుడి జెండాను 5216/- లకు నోముల నర్సిరెడ్డి - వినోద దంపతులు వేలంపాటలో దక్కించుకున్నారు. కోరటికల్ గ్రామం మధిర ఇప్పల్లలో వినాయక మండపం వద్దే జరిగిన వేలంపాటలో 30,000/-ల రూపాయలకు దక్కించుకున్న నల్ల సందీప్ రెడ్డి. వినాయక మండపాల వద్ద గణపతి నవరాత్రుల పూజలలో భక్తులు పాల్గొన్న అనంతరం ప్రసాదం అందుకున్నారు. భగవంతుడు అందరిపైన కృపకలగాలనీ కోరుకున్న భక్తులు. ఈ కార్యక్రమంలో ఆయాకుటుంబాల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి..

**-బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**

సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.సోమవారం నాడు ఆయన గరిడేపల్లి మండల కేంద్రం లో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, బీసీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు క్రిమిలేయర్ ఎత్తివేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, 2 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ తో కేంద్ర స్థాయిలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలియజేశారు గత ఎంతో కాలంగా బీసీ ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రత్యేక చర్యలు చేపట్టాలని బీసీలకు ఉద్యోగాలలో రిజర్వేషన్ కావాలని అనేక సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమని, ఒక బీసీ వ్యక్తి ప్రధానమంత్రిగా ఉండి కేంద్రంలో బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలంటే గత పది సంవత్సరాలుగా మౌనంగా ఉంటున్నారని మౌనంగా ఉండటంకూడ నేరంతో సమానమని ఆయన అభిప్రాయపడ్డారు సమాజంలో ఉన్న ఎస్సీలకు మరియు ఎస్టీలకు దేశంలో ఉన్న అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రిజర్వేషన్లు మరియు ప్రత్యేక బడ్జెట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని, అలాగే బీసీల అభివృద్ధి కొరకు కూడా బీసీసబ్ ప్లాన్ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అలాగే అన్ని రాష్ట్రాలు ఏర్పాటు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 56% బీసీల పట్ల ఎందుకు పాలకులకు ఈ వివక్ష అని ఆయన ప్రశ్నించారు. పై సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న ధర్నా జయప్రదం కొరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ శ్రేణులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేడు ప్రజాపాలన దినోత్సవం


**-ఎంపిడిఓ కార్యాలయంలో పతాకావిష్కరణ చేయనున్న రాముల నాయక్**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా సెప్టెంబరు17న నిర్వహించాలని నిర్ణయించిన సందర్భంగా మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నేడు ఉదయం ఎనిమిది గంటల యాభై నిమిషాలకు పతాకావిష్కరణ కార్యక్రమం మండలాభివృద్ధి అధికారి రాములు నాయక్ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గణపతి ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గం కార్యదర్శి జన్నపాల శేఖర్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతికి బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి జన్నపాల శేఖర్ నవ్య కుటుంబ సమేతంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నపాల నరేష్ ,మానస అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం చేస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో రెడ్డి కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,ఎర్ర రాజి రెడ్డి మేకల మహేష్ రెడ్డి,నల్ల ప్రవీణ్ రెడ్డి,నల్ల నరేష్ రెడ్డి,కావట్టి మధు, ఎర్ర దిలీప్ రెడ్డి,ఎర్ర సంతోష్ రెడ్డి, ఎర్ర విట్టల్ రెడ్డి,ఎర్ర నర్సిరెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి ,మెట్టు తిరుమల్ రెడ్డి, ఎర్ర సుదర్శన్ రెడ్డి,ఎర్ర మాస్ రెడ్డి, ఎర్ర బుచ్చిరెడ్డి,మేకల మహేందర్ రెడ్డి, గణపతి భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



**భూపాల్ పల్లి తరంగాలు న్యూస్**

జూకల్ గ్రామంలో యువ సైన్యం వినాయకుని నిమజ్జనం డప్పు దరువులతో కోలాటాలతో చిన్న వినాయకుడు నిమజ్జనం సంతోషంగా సాగనంపుతున్న చిన్నపిల్లలకు ఆదర్శంగా నిలవాలని ఆ గ్రామం తరపున గౌడ కులస్తులైన రాజు అశోక్ తిరుపతి అభిషేక్ ప్రభాకర్ లింగస్వామి రవి శివ వంశీ తదులు పాల్గొని వినాయకుని యొక్క నిమజ్జనం ప్రజలు సంతోషిస్తున్నారు జేబులో గణేష్ మహారాజ్

## ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన రవీందర్



**తరంగాలు /ఉమ్మడి హైదరాబాద్ జిల్లా ప్రతినిధి :**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలంలోని కమ్మర్గం గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రవీందర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కమార్గామ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ఈ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ అటవీ గ్రామాల నుంచి విద్యార్థులు ఈ పాఠశాలకు వచ్చి వసతి గృహములో ఉంటూ వారు విద్యను నేర్చుకుంటున్నారని వారికి ప్రభుత్వం కల్పించిన వసతి గృహ మెనూ ప్రకారంగా ఆహార పదార్థాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వారికి విద్యతో పాటు క్రీడా కార్యక్రమాలను నేర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. సదరు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్య బోధనతోపాటు క్రీడలు కూడా నేర్పించడం జరుగుతుందని అన్నారు.

## మాధవనగర్ లో మహా అన్నదానం

**-ముఖ్య అతిథులు.ఎస్ ఐ రాజేందర్ రెడ్డి.....**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**

ఎల్లాయిగూడెం కాలనీ 2 మాధవనగర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ముఖ్య అతిధి గా హాజరు అయినా చెన్నరావుపేట ఎస్ ఐ రాజేష్ రెడ్డి..అన్ని దానాలా కన్నా అన్నదానం గొప్పదని. వచ్చే రోజుల్లో అందరు గణపతి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా ఉండాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్ తెలిపారు.. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య.మాజీ వార్డ్ మెంబర్ మంచాల సారయ్య గణపతి విగ్రహాదాత జల్లే బాలకృష్ణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మంచాల సందీప్ సౌరపు సాంబరాజు రూపిక బాబు.టేకుల బాబు గడికొప్పుల సాంబయ్య. మంచాల అమరేష్ కాలేపాక ఎల్లస్వామి రూపిక సుమన్ మంచాల రాఘవులు సధిరం వినయ్ మగ్గిడి విష్ణు పోతారాజు దిలీప్ గుర్రాల వీరేష్ టేకుల తరుణ్ మంచాల ప్రసన్న కుమార్ జై రామ్ హరినాద్ బషీపాక పున్నం. అర్జున్ గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తు యాదగిరిగుట్ట పట్టణంలో నేడు (మంగళవారం)ఉదయం 9-00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి ఆదేశాలతో నిరసన కార్యక్రమం ఉంటుంది. అనంతరం బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరుగుతుంది. కావున బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యాక్షులు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, విద్యార్థి, మహిళా, రైతు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, వార్డు, బూత్ అధ్యక్షులు, తెలంగాణ ఉధ్యమకారులు, మేధావులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పత్రకలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన వలిగొండ మండల మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామానికి చెందిన మాలోత్ బాల్య,జనగాం జిల్లా రఘునాథ్ పల్లి మండలానికి చెందిన బానోతు సునీల్ ఇరువురు తమ టాటా ఏసీ వాహనంలో 9.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా మర్లపాడు గ్రామంలో పట్టుకున్నారు. పేదల నుంచి ఈ బియ్యాన్ని సేకరించినట్లుగా వారు ఒప్పుకున్నారు ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

## నేడు శ్రీ కనకదుర్గ మాతా దేవాలయంలో గణపతి హెూమం




**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ కనక దుర్గ మాతా దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు గణపతి హెూమం జరుప బడుతుంది. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహణ అనంతరం స్వామివారి తీర్థప్ర సాదాలు స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నాం అని మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు పత్రికలకు విడుదల చేసిన ఒక్క ప్రకటనలో పేర్కొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణపయ్య

**-గణనాథున్ని ఎత్తిన దొంతి అనన్య రెడ్డి.**

**-ఎమ్మెల్యే దొంతి నివాసంలో గణపయ్యకు ఘనంగా వీడ్కోలు...**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణపయ్యను సోమవారం గంగమ్మ ఒడికి చేర్చారు. వినాయక నిమజ్జనం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన గణపతికి ఎమ్మెల్యే దంపతులు దొంతి మాధవరెడ్డి శాలిని రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఏటా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి నర్సంపేట ప్రజలందరూ పసిడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని నిత్యం వినాయకునికి పూజలు అందించినట్లు తెలిపారు. పూజల అనంతరం ఎమ్మెల్యే కుమార్తె అనన్య రెడ్డి తానే వినాయకుని స్వయంగా మోసుకెళ్లి గంగమ్మ ఒడిలోకి చేర్చింది. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది.

## వైభవంగా అభిషేకాలతో గణేష్ నిమజ్జనం...

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**


మిర్యాలగూడ రెడ్డి కాలనీ కోదండ రామాలయంలో సోమవారం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, సందడి చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "వినాయకుని పూజతో మనకు అన్ని విఘ్నాలు తొలగిపోతాయి. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, మట్టి గణపతి పూజలు చేసి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలను కోరుతున్నాను, అన్నారు.
కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "వినాయక చవితి పండుగను మతసామరస్యంతో, సంతోషంగా జరుపుకోవాలి. వినాయకుడి పూజలో వాడే ఆయుర్వేద మూలికలు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పైడిమర్ నర్సింహారావు, మందడి రవీందర్ రెడ్డి, తాళ్ల వెంకట్ రెడ్డి, సంఘసంస్కర్త రంగా శ్రీధర్, ప్రముఖ వ్యాపారవేత్త పైడిమర్రి సురేష్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు గార్లపాటి పండిత్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పాదూరు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి పంచామృతంతో అభిషేకం చేసి, నిమజ్జనం చేయడం కన్నుల పండుగగా మారింది.

# నేడు పెరియర్ 145వ జయంతి..

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**

పెరియర్ అనగా తమిళనాడులో తమిళ భాషలో గౌరవనీయులు' పేదవారు అని అర్థం. పెరియర్ 17 సెప్టెంబర్ 1879లో తమిళనాడులోని ఈరోడ్ లో జన్మించారు. పెరియర్ అసలు పేరు ఈరోడ్ వెంకట రామస్వామి. ఈవిఆర్ గా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. 1904లో కాశీ నగరంలో విశ్వనాథ ఆలయంలో జరిగిన ఒక సంఘటన తనను నాస్తిక సిద్ధాంతం వైపు నడిపించింది. దేశ స్వాతంత్రం కన్నా సాంఘిక స్వాతంత్రం చాలా ముఖ్యమని అనేక సందర్భాలలో' తన ప్రసంగాలలో తెలియజేశారు. మూడనమ్మకాలపై అనేక చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు. బ్లాక్ షార్ట్ ను సామాజిక మార్పు కోసం తను నమ్మిన సిద్ధాంతం కోసం అనేక కులంతర వివాహాలను. మతం తరా వివాహాలను ప్రోత్సహించారు. 1905వ వ్యాపార రంగంలో అడుగు పెట్టాడు తమిళనాడులో ప్రేగు వ్యాధి వ్యాపించినప్పుడు తాను అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 1916లో సౌత్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. 1918లో ఈ రోడ్ పట్టణ మునిసిపాలిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తాను మొదట1919 నుండి1925వరకు. జాతీయ కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాలలో పనిచేశారు. 1929లో తన కులం పేరును తొలగించాడు. 1939లో జస్టిస్ పార్టీని స్థాపించారు. ఈ పార్టీ 1944 లో ద్రావిడ ఖజాగం పార్టీగా రూపాంతరంచెందింది. మనువాదులపై తన జీవితాంతం అనేక పోరాటాలు చేశారు. సత్యాన్ని సత్యంగా చెప్పడం తన జీవిత నైజం. నాస్తిక వాదిగా తన జీవిత కాలమంతా ఆచరించారు. యునెస్కో తనను ఆసియా ఖండపు సోక్రటీస్ గా పేర్కొన్నది. 1922లో మద్రాస్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైనారు. 1924 లో వ్యాపారవేత్తగా టికెటింగ్ సందర్భంగా జైలు జీవితం గడిపారు. 1928వ






సంవత్సరంలో రిపోర్టు అనే ఇంగ్లీష్ పత్రికను. సంపాద కత్వంలో ప్రారంభించడం జరిగింది. 1929లో బ్రాహ్మణ మంత్రాలు లేకుండా వివాహాలను స్వయంగా జరిపించారు. భారతదేశంలో హిందువులందరూ ఒక్కటే అయితే దళితుల దేవాలయాల్లో ప్రవేశం ఎందుకు అడుగుతున్నారు అని 1924లో దళితుల దేవాలయ ప్రవేశం కోసం కృషి చేశారు. 1929 నుండి 1932 వరకు విదేశీ పర్యటన భాగంగా ఫ్రాన్స్. పోర్చు గల్. రష్యా. శ్రీలంక. దేశాలను సందర్శించారు. 1938 లో తమిళనాడులో తమిళ భాషను కాపాడడం కోసం హిందీ భాష వ్యతిరేక ఉద్యమాలనునడిపారు. ఆధునిక విప్లవాదిగా పేరు ప్రతిష్టలు పొందారు. పెరియడ్ తన స్నేహితులతో అనేక సమావేశాల్లో ప్రసంగిస్తూ ఈ విధంగా చెప్పేవారు కేవలం నేను చెప్పాను అన్ని దేనిని కూడా అంగీకరించదు. మీకై మీరు స్వయంగా ఆలోచించండి. అది నిజం అని ఇస్తేనే దానిని అంగీకరించండిఅనేవారు. 24 డిసెంబర్1973 వసంవత్సరంలో తన 94వ ఏటామరణించారు. 1977లోమద్రాస్ హైకోర్టుకు ఒక పిటిషన్ వచ్చింది' తమిళనాడులో పీరియర్ విగ్రహాల కింద రాసిన వాక్యాలు ప్రమాద కారణంగాఉన్నాయని. అవి ప్రజల దర్శిక భవనాల్ని దెబ్బతీస్తున్నాయని' అందువలన వాటిని వెంటనే తొలగించాలన్న ఆదేశాలు కోర్టు ఇవ్వాలని' ఆ పిటిషన్ సారాంశం! అందుకు కోర్టుసంబంధించింది. వందనాలు ప్రతి వందనాలు విన్న తర్వాత ఇలానేర్పించింది. ఈ రోడ్ వెంకటప్ప రామస్వామి. పెరియర్ ఏ ఆలోచన ధోరణితో ఉండేవాడో ' ఆ ఆలోచనలనే ఆయన విగ్రహం కింద చెక్కించి పెట్టారు. అందులో ఏముంది. పెరియర్ చెప్పని మాటలు ఆయన విగ్రహం కింద చెక్కించలేదు. కదా ఇష్టమైన వారే చదువుకుంటారు. ఇష్టం లేని వారు మానేస్తారు. అందులో బలవంతం లేదు కదా ఇంకా అభ్యంతరం ఎందుకు అని కోర్టు ప్రశ్నించింది. పెరియర్ విగ్రహం కింద చెక్కించి పెట్టిన వాక్యాలు తొలగించనవసరంలేదు. అని కోర్టు తీర్పునిచ్చింది. అని మాట్లాడారు. ఇట్లు డాక్టర్. ఈదునూరి వెంకటేశ్వర్లు. ఎంఎ. బిఈడి. పి హెచ్ డి. సామాజిక విశేషంకులు

# యువతి అనుమానాస్పద మృతి..





### -ప్రేమ వ్యవహారమే కారణమా...? హత్యా... ఆత్మహత్యా?

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి :**

ప్రేమ వ్యవహారం ఒక యువతి నిండు జీవితాన్ని బలి తీసుకుంది. నమ్ముకున్న వ్యక్తి నట్టేట ముంచాడనే మనస్తాపమో ఏమో కానీ, యువతి ఊరి చివర చెట్టుకు ఉరి వేసుకుని శవమై వేలాడింది. కొందరు ఇది ఆత్మహత్య అని చెప్తుండగా, యువతి కుటుంబ సభ్యులు మాత్రం ఈ ఘటనలో ప్రేమించిన వ్యక్తి కుటుంబ సభ్యులే హత్యకు పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అసలువిషయాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇక వివరాల్లోకి వెళితే...నల్గొండ జిల్లా దామరచర్ల మండలం మాన్ తండాకు చెందిన భూక్య మౌనిక, పుట్టల గడ్డ తండా కు చెందిన రూపావత్ నాగు నాయక్ గత మూడు సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నారు. మౌనిక హైదరాబాద్ లోని ఓ కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతూ అక్కడే నాగు నాయక్ తో పరిచయం ఏర్పడి, అది కాస్త ప్రేమకు దారితీసింది. యువతి నాగు నాయక్తో కలిసి పుట్టల గడ్డ తండాకు వచ్చింది. ఈ విషయమంతా యువతి కుటుంబానికి తెలియగా వారు అంగీకరించలేదు. మౌనిక కుటుంబ సభ్యులు ఆమెది ఆత్మహత్య కాదని, హత్య అని ఆరోపిస్తూ బోత్తల పాలెం వద్ద హైవేపై రాస్తారోకో నిర్వహించారు. అయినా స్పందన రాకపోవడంతో మౌనిక కుటుంబ సభ్యులు మిర్యాలగూడ-సాగర్ రోడ్డుపై పెద్దఎత్తున బైఠాయించారు. మౌనికను ప్రేమించిన వ్యక్తి నాగు నాయక్, అతని కుటుంబ సభ్యులే హత్య చేసి, దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపణలు చేయడం గమనార్హం. మౌనిక మృతికి కారణమని భావిస్తున్న నాగు నాయక్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు మౌనిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తును వేగవంతం చేశారు.

## చెన్నారావు పేట నుండి చైతన్య యాత్ర కు బయలుదేరి న ఉద్యమకారులు...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:-**

చెన్నారావు పేట నుండి నర్సంపేట కు విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల చైతన్య బస్సు యాత్ర ను విజయవంతం చేయుటకు అధికసంఖ్యలో బయలుదేరిన ఉద్యమకారులు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షు లు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు,మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారుల కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారు లకు ఇచ్చిన హామీని 250 గజాల ఇండ్ల స్థలం డబుల్ బెడ్రూం,25000 వెల పెన్షన్, హెల్త్ కార్డ్స్, గుర్తింపు కార్డ్స్,వీరితోపాటు బస్ పాస్ లను వెంటనే నెరవేర్చాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మీడియా జిల్లా ఇంచార్జి యాదగిరి,గౌరవ అధ్యక్షుడు అంగోతు వీరాసింగ్ మండల అధ్యక్షులు ఉప్పునుతుల లింగమూర్తి, ఉపాధ్యక్షులు అడుగుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి లక్మన్,శీలం రాజు,అశోక్,గణేష్,రాజ్ కుమార్,చంద్రు,పోశాలు,గడ్డం రాజు,శంకర్ లింగం,చక్ర నాయక్,జటోతు యాకుబ్ , కుస సుదర్శన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కాపుల కనపర్తి లో మహా అన్నదాన కార్యక్రమం



**తరంగాలు/సంగెం**

మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలో మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని పాత గ్రామపంచాయతీ శ్రీ మిత్ర పొదుపు సంఘంఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం దగ్గర ఎక్స్ సిఎండి అన్నమనేని గోపాల్ రావు లక్ష్మిఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ సుతారి బాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సదిరం సారంగం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సదిరం రవికుమార్, సొసైటీ డైరెక్టర్ సదినం చేరాలు, గౌడ సంఘం అధ్యక్షులుచీకటి బిక్షపతి, కాపు సంఘం అధ్యక్షులు మర్రి లింగమూర్తి, రజక సంఘం అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్ ప్రభాకర్, తోటకూరి శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ సదిరం జగన్, మహారాజ్ చిరంజీవి, కొత్తూరు సమ్మయ్య,, కే రాజయ్య, శ్రీ మిత్ర బదులు సంఘం, సభ్యులు,గ్రామ ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణేష్ మార్కెట్ లడ్డూ వేలం పాట. 1,76,016 రూ,,లకు దక్కించుకున్న..

### -గుడిపాటి నవీన్ కుమార్ దంపతులు

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ 49వ, వార్షికోత్సవం గణేష్ మార్కెట్ లడ్డూ పాటలో ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు వ్యాపారవేత్త గుడిపాటి నవీన్ కుమార్ భారీ పోటీలో విజయం సాధించారు. ఈ పోటీలో అనేక మంది పోటీ పడ్డారు, అయితే నవీన్ కుమార్ రూ. 1,76,016 రూపాయల భారీ ధరకు లడ్డూని గెలుచుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతీ ఏటా అత్యంత ఉత్సాహభరితంగా జరిగే ఈ గణేష్ లడ్డూ పాటలో ప్రజల నుంచి విస్తృత స్పందన వస్తుంది. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు,




వ్యాపారవేత్తలు తమ పేరును చాటుకోవడానికి ఈ లడ్డూ పాటలో పోటీ పడుతారు. గుడిపాటి నవీన్ కుమార్ దంపతులు ఈ ఏడాది లడ్డూని దక్కించుకున్న సంఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. నవీన్ మాట్లాడుతూ, "గణపతిని మా కుటుంబ దేవుడిగా భావిస్తూ ప్రతీ ఏటా ఈ లడ్డూ పాటలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తాం. గణపతి ఆశీస్సులతో ఈ లడ్డూని గెలుచుకోవడం మరింత ఆనందంగా ఉంది," అని అన్నారు. ఈ లడ్డూ పాట నిర్వహణలో కమిటీ సభ్యులు, స్థానిక వ్యాపారవేత్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

# నార్లవాయి తాత్కాలిక రోడ్డు పనుల నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంఎల్ఏ రేవూరి





**తరంగాలు/సంగెం**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సంగెం మండలం నార్లవాయి క్రాస్ రోడ్ వద్ద తెగిన తాత్కాలిక రోడ్ పనులను సోమవారం పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.నల్లబెల్లి, మొంద్రాయి గ్రామాల మధ్య గల ఆర్ & బి రోడ్ పనులు జరుగుతుండగా నిర్మిస్తున్న కల్వర్టుల కోసం నార్లవాయి క్రాస్ వద్ద నిర్మించిన తాత్కాలిక రోడ్ ను గత 15 రోజుల క్రితం భారీ వర్షాలతో కొట్టుకు పోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడగా సమాచారం తెలుసుకొని సెప్టెంబర్ 2న ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి అక్కడికి చేరుకొని సందర్శించారు. అక్కడినుండి రాకపోకలకు ఇబ్బంది కాకుండా వెంటనే పైప్ లు వేసి తాత్కాలిక రోడ్ ను నిర్మించాలని ఆదేశించారు రాక పోకలు అంతరాయం కలగకుండా పది రోజులలోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ తో పాటు అధికారులకు ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశించారు. 15 రోజులు కావస్తున్న పనులు పూర్తి చేయకుండ నిర్లక్ష్యం వహించడం పట్ల సంబంధిత కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు అధికారుల తీరు సరిగా లేదని రేపటిలోగా అధికారులు వచ్చి పనులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని లేకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు.

## గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చాలి.

**-డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య**




**తరంగాలు ప్రతినిధి వర్ధన్నపేట :**

గ్రామీణ మహిళలను ఇందిరా మహిళా శక్తి పథకం లో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుటకు వివో ఏలు కృషి చేయాలని డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య సూచించారు. సోమవారం మండలంలోని ఇల్లందలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ క్షేత్రస్థాయి సిబ్బందికి ఇందిరా మహిళా శక్తి పథకం అమలుపై క్లస్టర్ లెవెల్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘం సభ్యులు బ్యాంక్, స్త్రీ నిధి లేదా సామాజిక పెట్టుబడి నిధుల ద్వారా పొందిన రుణాలతో గ్రామీణ మహిళలందరినీ మహిళా శక్తి పథకంలో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. అంతేకాకుండా ఈనెల 17 నుండి అక్టోబర్ 1వరకు ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛత హి సేవ 2024 పక్షోత్సవాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయుట కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లంద పంచాయతీ సెక్రెటరీ రామారావు, వివో ప్రతినిధులు భవాని, వివో ఏలు కత్తి స్రవంతి, తక్కలపల్లి శోభ,పద్మ, ఆకుల స్రవంతి, రమా, జి పి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కమిటీని రద్దు చేయాలి

**- మాల మహానాడు జిల్లా కార్యదర్శి బడుగు తిరుపతి**



**తరంగాలు ప్రతినిధి/చెన్నూరు**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేయాలని మాల మహానాడు జిల్లా కార్యదర్శి బడుగు తిరుపతి చెన్నూరు పట్టణంలోని చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటీ వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఉత్తమ్ కుమార్ కమిటిని ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. కమిటీలో మాల మంత్రిని ఎందుకు నియమించలేదో తమకు వివరణ ఇవ్వాలని, ఈ కమిటీలో మంత్రులు ఉండడం వలన ఎస్సీలకు అన్యాయం జరిగే అవకాశం లేకపోలేదని, కమిటీలు కాదు కమీషన్ వేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. లేనిపక్షంలో హైకోర్టు రిటైర్డ్ జడ్జిలతో ఓ కమిటీ వేసి, రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీని రద్దు చేయాలని తిరుపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బడికల సమ్మయ్య, చెన్నూర్ పట్టణ అధ్యక్షుడు కాపురపు నవీన్, మండల ప్రచార కార్యదర్శి బోగే సురేందర్, మండల కోశాధికారి బైన మోహన్, కోటపల్లి మండల అధ్యక్షుడు దండు శంకర్, చెన్నూరు మండల అధ్యక్షుడు తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ గణనాదుడిని దర్శించుకున్న ఏసీపీ పటోళ్ళ మధుసూదన్ రెడ్డి



**తరంగాలు న్యూస్,ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం రాంనగర్ కాలనీలో గణపతి నవరాత్రోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం సాయంత్రం జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని గణపతిని దర్శించుకున్న చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ళ మధుసూదన్ రెడ్డి , రామన్నపేట సర్కిల్ సీఐ వెంకటేశ్వర్లు , మోత్కూరు ఎస్సై డి నాగరాజు , మరియు ఉత్సవ కమిటీ సభ్యులు దొంతరబోయిన భాస్కర్, మురళీకృష్ణ , జెట్ట కార్తీక్ , తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభ యాత్రలో పాల్గొన్న ఎస్ ఐ మహేందం

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**



నెక్కొండ పట్టణ కేంద్రంలో ' మూసినివాడ గణపతి శోభ యాత్ర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోపోలీస్ స్టేష రోడ్డులో ఇందిరా గాంధీ సెంటర్ లో గణపతి శోభయాత్రలో నెక్కొండ పట్టణ మహిళలు కోలాటం ఆడుతుండగా' వీక్షించిన ఎస్ ఐ. మహేందర్. నెక్కొండ పుట్టిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్. పెద్ద గొల్లోల రమేష్.కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధాత్రి ఎడిటర్ కట్టా రాఘువేందర్ కి సన్మానం

**-టియుడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో సన్మానం...**



**తరంగాలు/ వరంగల్ :**

నేటిధాత్రి తెలుగు వార్తాపత్రిక 20వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వరంగల్ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కి ఆహ్వానిచడం తో హనుమకొండలోని "నేటిధాత్రి" కార్యాలయంలో వెళ్లి"నేటిధాత్రి" తెలుగు వార్త దినపత్రిక ఎడిటర్ "కట్టా రాఘవేందర్ రావు"కి గంగరాజుకి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల సంఘం కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, కోశాధికారి మహమ్మద్ అమీర్ ఖాన్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నయీం పాషా, వరంగల్ ఉర్దూ జర్నలిస్టుల కమిటీ ఉపా ఉపాధ్యక్షులు మహమ్మద్ అక్రం, ఉప కార్యదర్శి రియాజుద్దీన్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ బషీర్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ సంపత్ కు రాష్ట్ర కమిటీలో చోటు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**

జర్నలిస్ట్ హౌస్ సైట్స్ & వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి సంపత్ కుమార్ నియామకమైయ్యారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) లో అత్యంత కీలకమైన ఈ రాష్ట్ర కమిటీలో చైర్మన్ తోపాటు.. ఏడుగురు మాత్రమే సభ్యులు ఉంటారు. కీలకమైన విభాగంలో రాష్ట్ర కమిటీలో జిల్లా నుంచి స్థానం దక్కించుకున్న సంపత్ కు విలేకరులు మరియు కేసముద్రంకు చెందిన పలువురు వ్యక్తులు అభినందనలు తెలియజేశారు.

## విగ్రహ దాతలకు ఘన సన్మానం



**తరంగాలు / మంచిర్యాల :**

వినాయక చవితి సందర్భంగా విగ్రహ దాతలను ఘనంగా సన్మానించారు. మంచిర్యాలకు చెందిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై వినాయక విగ్రహ దాతలు బండి సారయ్య,దాడి భాస్కర్, కొండ అంజయ్య లకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిల్లు రవీందర్ రెడ్డి, అడువాల సత్యనారాయణ,దాడి రాజబాబు, సింగిరెడ్డి సాంబశివు,మేడ రవీందర్ రెడ్డి, దయ్యాల రాజయ్య స్వామి, ముదిగిరి బీరేష్, ఇజ్జగిరి సతీష్,సమ్మయ్య,ఎడ్ల వీరేష్, కొండ చంద్రశేఖర్,ఎడ్ల శ్రీనివాస్, అవరాగాని ఉమేష్, అడవాలా శ్యామ్,పేగ సతీష్, దూట వినోద్,మాటి మురళి, హెూలీ హైజర్,గోదారి బానేష్, జంగపల్లి శ్రీధర్, బోయ మహేందర్, జాగట్టి నవీన్, సన్నీ కళ్యాణ్,జాగటి శంకర్, పిల్లలు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ సమితి విహెచ్పి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనాలు



**తరంగాలు/తొర్రూరు...**

ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక ఎల్ వైఆర్ రోడ్డు వద్ద హిందూ ఉత్సవ సమితి,వీహెచ్పీ ఆధ్వర్యంలో నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథులకు పూలు జల్లి స్వాగతం పలుకుతూ గణపతి మండప నిర్వాకులను అభినందించి ప్రోత్సాహించడం జరిగింది. తొమ్మిది రోజులు నియమ నిష్ఠలతో పూజలు చేసి నిమజ్జనం ప్రశాంతంగా చేయాలని ప్రతీ ఒక్కరికీ ఆ గణనాధుని క్రృపా కటాక్షాలు అందాలని,పెద్ద ఎత్తున తరలి వెళ్తున్న గణనాథులకు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి, వీహెచ్పీ నేతలు గుజరాతీ శివ కుమార్,జంజిరాల నాగరాజు,సోమయ్య గౌడ్, మహేందర్, హరిబాబు, పల్లె కుమార్,కస్తూరి పులేందర్,అలిసేరి రవిబాబు,చెన్నోజు విజయ్ కుమార్,తూర్పాటి వెంకటేశ్వర్లు,ఇమ్మడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ మండల కేంద్రంలో గణపతి పూజలో పాల్గొన్న సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రములోని అంబేడ్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తాజామాజీ సర్పంచ్ బీర్ల శంకర్. వీరితోపాటు మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, వినాయక మండప నిర్వహణ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# మణుగూరు మున్సిపాలిటీ ప్రజలను పట్టించుకోని అధికారులు.

**-వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.**
**-టీఎస్ఎస్ఏ, రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యం.**



తరంగాలు/భద్రాద్రి/
మణుగూరు మున్సిపాలిటీ పై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి వారికి సహాయ సహకారాలు అందించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ ,ఒక ప్రకటనలో తెలిపినారు.దినిపై వారు మాట్లాడుతూ పేదలకు సహాయం అందించి పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని దామళ్ల సత్యం ప్రభుత్యాన్ని డిమాండ్ చేసినారు, భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సత్య భాస్కర థియేటర్ పక్కన ఉన్న ఏరియాలో పోయిన వరదలకు చాలా ఇల్లులు వరదలకు నీట మునిగినాయి చాలా ఆస్తి నష్టం,అనారోగ్య పాలవడం జరిగింది.ఇప్పటికి కూడా వాళ్లకు ప్రభుత్వం నుంచి గాని స్వచ్ఛంద సంస్థల నుంచి కానీ ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు అది వాళ్ళ దురదృష్టంఈ వరదలలో ఆ కుటుంబాలు చాలా నష్టపోయాయి ఇప్పటికి మున్సిపాలిటీ వాళ్లు ఆ ఏరియాలలో బ్లీచింగ్ చల్లకపోవడం బాధాకరం ఆ దుర్వాసన భరించలేక వాళ్లు సొంత డబ్బులతో బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ఏరియాకి ప్రభుత్వం నుంచి కానీ స్వచ్ఛంద సంస్థలు మరియు సహాయ సహకారాలు అందించే దాతలునుంచి సహాయం చేయాలని ఏరియా వాసులు ఎదురుచూస్తున్నారు.

# నేడు ప్రజా పరిపాలన దినోత్సవం

తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-
ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించే కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం. మాట్లాడుతూ'గత నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపల్ చైర్ పర్సన్.మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంతో వారి యొక్క సమర్థత కారణంగా వార్డులలో అభివృద్ధి శూన్యం అని అన్నారు..జాతీయ జెండాలు ఎగురవేయడంలో మీకు నీకున్న శ్రద్ధ , ప్రజల ఎజెండా విషయంలో ఏమైందని ప్రశ్నించారు.. ఇప్పటికైనా మత్తులో నుండి బయటకు వచ్చి నర్సంపేట పట్టణ అభివృద్ధి కొరకై మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. టి ఐ ఫ్ డి యూ 'నుండి 40 కోట్ల నిధులు మంజూరు చేయించడం'జరిగింది...అసమర్థ మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ అధికారులు తీర్మానమై ఉన్న పనులు వెంటనే మొదలుపెట్టాలని కోరుతున్నాను..అదేవిధంగా గత మూడున్నర సంవత్సరాలుగా మున్సిపాలిటీలో మురుగుతున్న 4 కోట్ల 20 లక్షలు రూపాయల నిధులు వార్డుల అభివృద్ధి కొరకై ఒక్కొక్క వార్డుకు 20 లక్షలు రూపాయలు కేటాయించి తీర్మానమై గత మూడు సంవత్సరాలు అవుతుంది. మున్సిపాలిటీలో జాతీయ జెండా ఎగరవేయడంతో పాటు...ప్రజల ఓట్లతో గెలిచిన మనం ప్రజా అవసరాలు తీర్చవలసిన బాధ్యత మున్సిపల్ చైర్ పర్సన్' మున్సిపల్ అధికారులు మరియు పాలకవర్గం ప్రతి ఒక్కరిపైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా పత్రిక & మీడియ మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనం చేసి చెప్తున్నాను.. ఇన్ని సార్ల నేను మీ ముందుకు ఎందుకు వస్తున్నాను అన్నదానికి మీకు ఒక ఉదాహరణ చేస్తున్నాను..గత మూడున్నర'సంవత్సరాల కిందట



భారీ వర్షాల కారణంగా సిపిఐ. సిపిఎం.గుడిసె వాసుల ఇళ్లల్లోకి వర్షపు నీరు పోయాయని వారు మా వద్దకు వచ్చి ఇళ్లల్లో ఉండే పరిస్థితులు లేవన్న అని మొరపెట్టుకున్నారు..అందుకు గాను మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 1వ వార్డులో వర్షాల కారణంగా అన్ని మట్టి రోడ్లు బురదమయం అయ్యాయని మరియు భారీ వర్షం కారణంగా ఇళ్లలోకి వర్షపు నీరు వెళ్లి ప్రజలు ఉండలేని పరిస్థితి నెలకొంది ఆనాటి కలెక్టర్ వాకాటి కరుణ. దృష్టికి తీసుకెళ్లడం జరిగింది..ఆనాడు కౌన్సిల్ సమావేశంలో కలెక్టర్ సమక్షంలో కుక్కల శ్రీను ఇంటి వద్ద 2లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణం మరియు 10 లక్షల రూపాయలతో వార్డులో మొరం పోయుటకు అనుమతులు ఇవ్వడం జరిగినది..17-02-2023 రోజున మున్సిపల్ లో తీర్మానమై,టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యి..ఆర్డర్ కాపీ హనుమంతరావుకు ఇచ్చిన నేటి వరకు పనులు మాత్రం కాలేదు..మీ ముందు మున్సిపల్ లో తీర్మానమైన కాపీని పెడుతున్నాను.. తూతూ మంత్రంగా ప్రతిసారి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల ఓట్లతో గెలిచిన మనం ప్రజలకు సేవ చేయాలనే బాధ్యతను మరిచి ప్రవర్తించడం'జరుగుతుంది..1వ వార్డులోని మట్టి రోడ్ల కారణంగా చిన్న వర్షం వచ్చిన రోడ్లన్నీ బురదమయమై..1వ వార్డు అక్క చెల్లెలు,అన్న తమ్ములు మరియు బాటసారులు బురదలో కాలు వేస్తే తీయరాని పరిస్థితులు ఉన్నాయని అనేకసార్లు కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ గా మొరపెట్టుకున్న సమస్యలను పెడచెవిన పెట్టుకున్న మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ అధికారులు..ప్రతి సంవత్సరం వర్షాలు పడుతున్నప్పుడల్లా ప్రజలు అన్న మేము ఈ బురదలో నడవలేకున్నపోతున్నాం దయచేసి సిసి రోడ్లు వెయ్యకున్న పర్లేదు కానీ...మేము నడిచే విధంగా చేసిన సంతోషం అని వారు అనేకసార్లు నాతో చెప్పినప్పుడల్లా బాధతో 1వ వార్డు కమిటీ సభ్యుల సహకారంతో నేనే స్వయంగా వెళ్లి రోడ్లపై నిలిచిన నీరును తొలగించి 'రోడ్డు' మరమ్మతులు 'చేసేవాళ్లం..వాటికి సంబంధించిన ఫోటోలు కూడా పేడుతున్నాను జాతీయజెండా ఎగురవేయడంతో పాటు మనలా గెలిపించిన ప్రజల ఎజెండా కూడా పూర్తి చేయాలని మనవి చేయుచున్నాను.

# ఖైరతాబాద్ మహాగణపతికి ఎంపీ వద్దిరాజు పూజలు

**-కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలి-ఎంపీ రవిచంద్ర**
**-బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం తథ్యం-ఎంపీ రవిచంద్ర**
**-తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి-ఎంపీ రవిచంద్ర**
**-ఖైరతాబాద్ మహాగణపతిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ రవిచంద్ర**



తరంగాలు/ హైదరాబాద్:
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఆకాంక్షించారు.కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం తథ్యమని ఆయన స్పష్టం చేశారు.ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మి,అన్నావదిన వద్దిరాజు కిషన్-శశిరేఖ, చెల్లెలు పద్మ తదితరులతో కలిసి సోమవారం సాయంత్రం ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు గణేషుడికి కొబ్బరికాయలు కొట్టి హారతి పట్టి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.పూజారి వారిని శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహాగణపతి వద్ద తనను కలిసిన విలేఖరులతో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ పాడి పంటలతో వర్ధిల్లాలని,ప్రజలంతా సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని అభిలషించారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి పదేళ్ల పాటు సుపరిపాలనను అందించిన మహానేత కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని మహాగణపతిని వేడుకున్నానన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం తథ్యమని ధీమాగా చెప్పారు.ఖైరతాబాద్ గణనాథుని 70 అడుగుల విగ్రహం దేశంలోనే అతి పెద్దదన్నారు.గత 70 ఏండ్లుగా విగ్రహాన్ని నెలకొల్పి ఉత్సవాలను ఘనంగా జరుపుతున్న కమిటీ సభ్యులను ఎంపీ రవిచంద్ర అభినందించారు.తనను కొన్నేళ్లుగా ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నందులకు కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు కమిటీ సభ్యులు మహేందర్ బాబు,చందూ, అశోక్ లకు 1,08,000 రూపాయల చెక్కును అందజేశారు.ఎంపీ రవిచంద్ర కుటుంబ సభ్యులు,తన సన్నిహితులు ముద్దు వినోద్,మరికల్ పోత సుధీర్ కుమార్,కూసం శ్రీనివాస్ తదితరులతో కలిసి మహాగణపతి దర్శనానికి విచ్చేయగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జెల నగేష్ సాదర స్వాగతం పలికి దగ్గర ఉండి ప్రత్యేక పూజలు చేయించారు.



# విశ్వశాంతి కోసం చేస్తున్న విశ్వకర్మ యజ్ఞానికి కేఎల్ఆర్ కు ఆహ్వానం

మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గుడ పరిధిలోని చప్పిడి అడవిరెడ్డి గార్డెన్ లో సెప్టెంబర్ 22 న నిర్వహించే విశ్వశాంతికై శ్రీ మద్విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసి, యజ్ఞ కర్యక్రమానికి ఆహ్వానించిన శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కులాలకు అతీతంగా లోక కల్యాణం కోసం చేస్తున్న ఈ యజ్ఞానికి తప్పకుండా హాజరవుతానని, ఈ విశ్వకర్మ మహా యజ్ఞం



విశ్వబ్రహ్మణులు ఒక్కరిదే కాదు అని ఈ యజ్ఞం అన్ని కులాలదని, విశ్వకర్మ భగవానుడు విశ్వసృష్టి కర్త అని ఆయన అన్నారు, ప్రస్తుతం విశ్వబ్రాహ్మణుల యొక్క వృత్తి కుంటు పడుతున్నదని కావున వారియొక్క పిల్లలను కులవృత్తి నేర్పిస్తూనే ఇతర అన్ని రంగాల్లో రాణించే విధంగా చదివించాలని ఆయన అన్నారు,కులవృత్తుల్లో ఉన్నవారిని ప్రభుత్వం తరుపున ఆదుకునేలా చర్యలు తీసుకుంటానని,ఈ మహా యజ్ఞానికి హిందూ బందువులందరు తప్పక హాజరవ్వాలని పిలుపునిచ్చారు, అలాగే యజ్ఞం నిర్వహిస్తున్న శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం విశ్వకర్మ యజ్ఞ కమిటీ చైర్మన్ నారోజు కుమారస్వామి చారి, అధ్యక్షులు అవాంచ మురళి చారి, కోశాధికారి బండోజు రవి చారీ, బండికట్ల వెంకటేష్ చారి, కుందనం రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బిడి లక్ష్మారెడ్డి భౌతిక దేహానికి నివాళులర్పించిన...

**-జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్ రావు దంపతులు..**



తరంగాలు ప్రతినిధి వర్ధన్నపేట :
వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఆబ్బిడి రాజి రెడ్డి తండ్రి సీనియర్ కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్ రావు దంపతులు లక్ష్మారెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు .వీరి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అబ్బిడి రాజిరెడ్డికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ...



తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :
వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ ఆద్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మరణి0చిగా దమ్మన్నపేట గ్రామంలో వారి పార్దివదేహానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అద్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు నివాళిలార్పించిన వారిలో మాజీ జెడ్పిటీసి కమ్మగోనీ ప్రభాకర్ గౌడ్, శ్రీపాద సతీష్, బండి మహేందర్ గౌడ్, డాక్టర్ చిర్ర శ్రీనివాస్ గౌడ్, నాంపెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి తరంగాలు
కెపిహెచ్బి కాలనీ లో వివిధ వినాయక మండపాలలో అన్నదాన కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి ఎక్స్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి కన్స్టిట్యూన్సీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు దేశాలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళా నాయకురాలు రేష్మ, ఫణీంద్ర ,శ్రీధర్ చారి,రాజు ముదిరాజ్,రామకృష్ణ రెడ్డి,గిరి నాయుడు గణేష్ మండప నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

మంగళవారం17, సెప్టెంబర్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు "అబ్బిడి రాజిరెడ్డికి పితృవియోగం"











**-పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలంగాణ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :**
వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్బిడి లక్ష్మారెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి వారి నివాసానికి వెళ్లి లక్ష్మారెడ్డి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కన్నీటి పర్యంతం అవుతున్న కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.అనంతరం అబ్బిడి లక్ష్మారెడ్డి అంతిమ యాత్రలో ఎమ్మెల్యే పాల్గొని పాడే మోశారు.ఈ కార్యక్రమంలో టిపిపిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్,జిల్లా నాయకులు ఎండి చోటే, పోశాల వెంకన్న గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు చిర్రబోయిన రాజు మరియు జిల్లా, మండల, గ్రామ మరియు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## శ్వేత లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలి...

**-ఆకాంక్షించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లావుద్య రాములు నాయక్**





**జడ్చర్ల తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత లక్ష్మారెడ్డి అకాల మరణం ఎంతో బాధ కలిగించిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లావుద్య రాములు నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఈమెరకు డాక్టర్ లక్ష్మారెడ్డి స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా ఆవంచ గ్రామంలో శ్వేతలక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగిరెడ్డి, కృష్ణయ్య గౌడ్, దుబ్బ రవికిరణ్, హరి నాయక్, బీమయ్య, వెంకటేష్ నాయక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...**

**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
వరంగల్ పట్టణం ఓ సిటీ ఎదురుగా గల ఐడిఓసి మైదానంలో 17వ తేదీ (మంగళవారం ) నిర్వహించే తెలంగాణప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. సభా వేదిక వివిధ, సీటింగ్, తదితర ఏర్పాట్లను వారు పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతారని కలెక్టర్ తెలిపారు.మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఖిలా వరంగల్ లోని అమరవీరుల స్తూపం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించినున్న నేపథ్యంలో ఏర్పాట్లను, మంత్రివర్యులచే ప్రారంభించే ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రిలో ఎస్ డి ఎఫ్ బ్లడ్ బ్యాంక్ కౌంటర్ ఏర్పాట్లను , పి ఎం ఎస్ ఎస్ వై ఆసుపత్రిలో డయాలసిస్ ఫెసిలిటీ సెంటర్ను, బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జంక్షన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్,సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.









# నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా ఏర్పాట్లు

**-నగర మేయర్ గుండు సుధారాణి... జిల్లా కలెక్టర్ డా సత్య శారదా, బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడేలతో కలిసి నిమజ్జన వేడుకలు ప్రారంభించిన మేయర్.**







**తరంగాలు ప్రజలు/వరంగల్ :**
నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద జిల్లా కలెక్టర్ డా సత్య శారదా, బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలిసి వినాయక నిమజ్జన వేడుకలను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా 23 చెరువుల్లో నిమజ్జనం వేడుకల కోసం క్రేన్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు కోటి రూపాయలు వెచ్చించి ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా మంత్రి వర్యుల సహకారం తో జి డబ్ల్యూ ఎం సి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేశామని, నగరమంతా శోభాయ మానంగా నిమజ్జనం వేడుకలకు ముస్తాబు కావడం జరిగిందని నేడు (మంగళ వారం) సాయంత్రం వరకు సుమారుగా 6 వేల విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించాలని ప్రజలకు ఇప్పటికే అవగాహన కల్పించామని, పొల్యూష‌న్ కంట్రోల్ బోర్డు (పిసిబి) నుండి మంత్రి ద్వారా మట్టి ప్రతిమలను అందజేశారని వాటిని జీ డబ్ల్యూ ఎం సి ద్వారా అందజేశామని భవిష్యత్తులో మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించేలా చేయడం ద్వారా చెరువులు కలుషితం కాకుండా చూడవచ్చని భక్తులను కోరడం జరుగుతుందని నిమజ్జన అనంతరం చెరువుల్లో అన్న వినాయక ప్రతిమల అవశేషాలు తొలగించడం బల్దియా కు ఛాలెంజ్ లాంటిదని వాటిని కూడా తొలగించడం జరుగుతుందని బతుకమ్మ వేడుకలు ఉంటాయని ఈ పండుగలు పూర్తి అయిన తర్వాత యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని చెరువుల్లో పూడిక తీత చేపట్టి శుభ్రం చేయడం జరుగుతుందని, నీటి నిల్వలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటికే గజ ఈతగాళ్ల తో పాటు డి ఆర్ ఎఫ్ సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు.

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ**

జిల్లా పరిధి లో 9 ప్రధాన చెరువుల్లో నీటి నిల్వలు అధికం గా ఉన్నందున జీ డబ్ల్యూ ఎం సి కి చెందిన డి ఆర్ ఎఫ్ సిబ్బంది తో పాటు 59 మంది గజ ఈత గాళ్ళను, ఫిషరీస్, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ , బల్దియా అధికారుల తో పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని మంగళవారం ఉదయం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, సి ఏం హెచ్ ఓ డా.రాజేష్,ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు మహేందర్, శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలేపల్లి పంచాయితీ లో రికార్డుల టాంపరింగ్

**-కొత్త సెక్రటరీ కి రెండు నెలలైనా రికార్డులు అప్పగించని పాత సెక్రటరీ**
**-అనుమానం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**
**-ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోని అధికారులు**



**జడ్చర్ల తరంగాలు**
జడ్చర్ల మండలం లోని పోలేపల్లి పంచాయితీ లో రికార్డులు టాంపరింగ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలోనే అత్యంత కీలకమైన ఈ పంచాయితీ లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ ఉదంతం వివరాల్లోకి వెళ్తే, పోలేపల్లి పంచాయితీ సెక్రటరీ గా శివప్రసాద్ గత ప్రభుత్వ హయాంలో దాదాపు నాలుగున్నర ఏళ్ల పాటు పని చేశారు. ఆయన సెక్రటరీ గా కొనసాగిన కాలం లో పంచాయతీ లో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగాయి. వీటిలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే శివప్రసాద్ ను పోలేపల్లి నుంచి బదిలీ చేసి ఆయన స్థానంలో లక్ష్మీ నారాయణ ను సెక్రటరీ గా నియమించగా ఆయన పోలేపల్లి పంచాయితీ సెక్రటరీ గా గత జూలై నెల 20 వ తేదీన బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త సెక్రటరీ బాధ్యతలు చేపట్టిన వెంటనే పాత సెక్రటరీ పంచాయతీ కి సంబంధించిన రికార్డులు అన్నింటినీ కొత్త సెక్రటరీ కి అప్పగించాలసి ఉండగా శివప్రసాద్ ఇప్పటి వరకూ ఆయనకు రికార్డులు అప్పగించలేదు. ఈ విషయం గా లక్ష్మీ నారాయణ జిల్లా పంచాయతీ అధికారి ఫిర్యాదు చేసినా రికార్డుల అప్పగింతకు ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాను కూడా ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎంపీడీవో కు చెప్పినా ఇప్పటి దాకా ఎంపీడీవో కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోమవారం మీడియా కు విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు. ఈ వ్యవహారంలో ఎంపీడీవో స్పందించకపోతే ఆయనపై కూడా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. పోలేపల్లి పంచాయితీ లో గత నాలుగున్నర ఏళ్ల కాలంలో ఆరుకోట్ల దాకా ఆర్థిక లావాదేవీలు జరగ్గా వాటిలో అక్రమాలు జరిగినట్లు తనకు ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. గతంలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి రికార్డులను టాంపరింగ్ చేయడానికే రికార్డులను కొత్త సెక్రటరీ కి ఇవ్వడం లేదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అందుకే గత ఐదేళ్ల కాలంలో పోలేపల్లి పంచాయితీ లో జరిగిన ఆర్థిక లావాదేవీల పై విజిలెన్స్ అధికారులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు అనిరుధ్ రెడ్డి వివరించారు. ఇప్పటికైనా పోలేపల్లి పంచాయితీ రికార్డులు కొత్త సెక్రటరీ కి అప్పగించడానికి సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్ డిమాండ్ చేశారు. శృతి మరణం పై లోతుగా దర్యాప్తు:గచ్చబౌలి లోని రెడ్ స్టోన్ హెూటల్ లో సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన జడ్చర్ల కు చెందిన నర్సింగ్ విద్యార్థిని శృతి మృతిపై లోతుగా దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను కోరారు. జడ్చర్ల కు చెందిన శృతి మృతిపై ఎమ్మెల్యే గచ్చిబౌలి పోలీసుల తో మాట్లాడి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. శృతి మృతిపై ఆమె తల్లితండ్రులు అత్యాచారం, హత్య గా అనుమానిస్తున్న నేపథ్యంలో ఈ సంఘటన పై లోతుగా దర్యాప్తు చేసి శృతి కుటుంబానికి న్యాయం చేయాలని అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను కోరారు..

# శాంతియుతంగా నిమజ్జన వేడుకలు

**-పెద్ద చెల్కాతండాలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు..**
**-ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భుజ్యా నాయక్**



**బాలానగర్ తరంగాలు**
శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో అవసరమని, పోలీసు శాఖ వారు జారీ చేసిన నియమా నిబంధనలు ప్రతి ఒక్క వినాయక మండపం నిర్వాహకులు పాటించాలని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండ డైరెక్టర్ భుజ్యా నాయక్ సూచించారు. సోమవారం ఈమెరకు బాలనగర్ మండల పరిధిలోని చిన్న రేవల్లి గ్రామం పెద్ద చెల్క తాండలో భక్తులు, నాయకులు భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భుజ్యా నాయక్ వినాయక మండపంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్తులు దేవుని ఆశీస్సులతో చల్లగా జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ దస్రు నాయక్, నేనావత్ కిషన్ నాయక్, మాజీ ఏఎంసి డైరెక్టర్ శంకర్ నాయక్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి కోసం చేస్తున్న విశ్వకర్మ యజ్ఞానికి కేఎల్ఆర్ కు ఆహ్వానం



**తరంగాలు మహేశ్వరం**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గుడ పరిధిలోని చప్పిడి అడవిరెడ్డి గార్డెన్ లో సెప్టెంబర్ 22 న నిర్వహించే విశ్వశాంతికై శ్రీ మద్విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసి, యజ్ఞ కర్యక్రమానికి ఆహ్వానించిన శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కులాలకు అతీతంగా లోక కల్యాణం కోసం చేస్తున్న ఈ యజ్ఞానికి తప్పకుండా హాజరవుతానని, ఈ విశ్వకర్మ మహా యజ్ఞం విశ్వబ్రహ్మణులు ఒక్కరిదే కాదు అని ఈ యజ్ఞం అన్ని కులాలదని, విశ్వకర్మ భగవానుడు విశ్వసృష్టి కర్త అని ఆయన అన్నారు, ప్రస్తుతం విశ్వబ్రాహ్మణుల యొక్క వృత్తి కుంటు పడుతున్నదని కావున వారియొక్క పిల్లలను కులవృత్తి నేర్పిస్తూనే ఇతర అన్ని రంగాల్లో రాణించే విధంగా చదివించాలని ఆయన అన్నారు,కులవృత్తుల్లో ఉన్నవారిని ప్రభుత్వం తరుపున ఆదుకునేలా చర్యలు తీసుకుంటానని,ఈ మహా యజ్ఞానికి హిందూ బందువులందరు తప్పక హాజరవ్వాలని పిలుపునిచ్చారు, అలాగే యజ్ఞం నిర్వహిస్తున్న శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం విశ్వకర్మ యజ్ఞ కమిటీ చైర్మన్ నారోజు కుమారస్వామి చారి, అధ్యక్షులు అవాంచ మురళి చారి, కోశాధికారి బందోజు రవి చారీ, బండికట్ల వెంకటేష్ చారి, కుందనం రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.


## అప్పాజీపల్లి 25వేల పలికిన గణపతి లడ్డు



**తిమ్మక్క పల్లి గోపాల్ తరంగాలు**
మెదక్ జిల్లా( ప్రతినిధి ప్రభ ) మెదక్ జిల్లాలోని కొల్చారం మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో జై దుర్గా భవాని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద లడ్డు వేలంపాట నిర్వహించారు. గ్రామానికి చెందిన తిమ్మక్క పల్లి గోపాల్ అనే వ్యక్తి 25వేల రూపాయలకు లడ్డు వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు నిర్వాకుడికి లడ్డు అందజేసి సన్మానించారు.

## లింగాల ఘనపురం లో ఘనంగా ఘననాధుల నిమజ్జనం





**జనగామ తరంగాలు**
లింగాల ఘనపురం గ్రామం లో బొడ్రాయి ఆవరణలో ఉన్న ఘననాధునిని,మరియు నాలుగవ వార్డులో మహిళల ఆధ్వర్యంలో ఉన్న ఘన నాధులను తెలంగాణ సంప్రదాయ ప్రకారం బోనాలు కోలాటలతో భక్తి గీతాలతో ఘన నాధునికి విడుకోలు పలుకుతూ .తెలంగాణా రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ రవీంద్ర భారతి అధ్వర్యంలో లింగాల ఘణపూరం మండల కేంద్రంలో యువసేన మరియు గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర చిందు యక్షగాన కళాకారుడు గడ్డం శ్రీనివాస్, రాజు ముప్పై మంది మహిళలతో బోనాలు,కోలాటం వినాయకుని నిమజ్జనం సందర్భంగా ప్రదర్శన చేసి అంగరంగ నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు, పెద్దలు,